01ATP02F_01ATP02F.qxd 02-09-2025 PM 11:29 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 03 సెప్టెంబర్ 2025
పేజీలు : 04

# కదిరిలో..గణనాథునికి ఘనంగా వీడ్కోలు

- లక్ష్మీనరసింహ స్వామి ఆలయ వినాయక రథాన్ని లాగి శోభాయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే



రథాన్ని లాగుతున్న ఎమ్మెల్యే కందికుంట, మాజీ ఎమ్మెల్యే ఎంఎస్.పార్థసారథి



స్వామివారి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్



గణేష్ ప్రతిమను నిమజ్జనం చేస్తున్న దృశ్యం

**కదిరి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

కదిరి పట్టణంలో వినాయక చవితి ఉత్సవాలు గతంలో ఐదు రోజులపాటు పూజలు నిర్వహించేవారు ఈ ఏడాది ఏడు రోజుల పాటు నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో వినాయకున్ని పూజించుకుని మంగళవారం ఘనంగా వినాయకునికి వీడ్కోలు పలికారు. పట్టణంలో దాదాపు వందకుపైగా వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఐదవరోజు అయిన గణనాథున్ని శోభాయాత్రను అత్యంత వైభవంగా పట్టణంలో కొనసాగింది. ఆనవాయితీ ప్రకారం మొదటగా పట్టణంలోని శ్రీమత్‌ఖాద్రి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన వినాయకునికి ఆలయ అర్చకులు నాలుగు రోజులపాటు పూజలు నిర్వహించి 5వ రోజు వినాయకుని శోభాయాత్రను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే ఎంఎస్.పార్థసారధి, ఆలయ ఈఓ శ్రీనివాసరెడ్డిలు రథాన్ని ముందుకు లాగి నిమజ్జన వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రథానికి ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోలో గణేష్ మహారాజ్‌కి జై, గణపతి పప్ప మోరియా అంటూ గణనాథున్ని స్మరించుకుంటూ భక్తులతో కలిసి రథాన్నిన లాగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శాంతి సహనం, ఐక్యమత్యం, మతసామరశ్యానికి ప్రతీకగా గణేష్ మహారాజ్ వేడుకలను జరుపుకుంటున్నామన్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని గణనాథున్ని వేడుకున్నారు. ఈ ఏడు కూడా సకాలంలో వర్షాలు కురిసి రైతులంతా సుభిక్షంగా ఉండాలని గణేష్ చల్లని దీవెనలు నియోజకవర్గంపై ఉండాలని కోరుకున్నారు. అనంతరం పట్టణమంతా కోలాహలం నడుమ గణేష్ నిమజ్జనానికి గణనాథున్ని ఊరేగించారు. బైపాస్ రోడ్డు సమీపంలో రామాణాయుని కుంటలో గణేష్ ప్రతిమను నిమజ్జనం గావించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా డిఎస్పీ శివనారాయణస్వామి, సిఐలు డివి నారాయణరెడ్డి, నిరంజన్‌రెడ్డి, నరేంద్రల ఆధ్వర్యంలో ఎస్ఐలు గట్టి బందోబస్తు నిర్వహించారు. ప్రతిమలు నిమజ్నం జరిపే ప్రాంతంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో అధికారులు లైటింగ్, క్రేన్‌లను ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు.

# పౌరుషానికి ప్రతీక నందమూరి హరికృష్ణ

- ఎమ్మెల్యే దగ్గుపాటి
- సినీ, రాజకీయాల్లో ఒక సంచలనం పవన్ కళ్యాణ్
- ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు, హరికృష్ణ జయంతి వేడుకలు
- పాల్గొన్న ఎమ్మెల్యే సురేంద్రబాబు, వెంకటశివుడు యాదవ్, మంతెన సత్యనారాయణ, నాని, బీవీ.

**అనంతపురం సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

రాజకీయాల్లో, నిజ జీవితంలో పౌరుషంగా, విలువలతో బ్రతికిన నాయకుడు నందమూరి హరికృష్ణ అని.. సినిమాలు, రాజకీయాల్లో సంచల నానికి కేంద్ర బిందువు పవన్ కళ్యాణ్ అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరం లోని ఆర్. అండ్.బి అతిథి గృహంలో మంగళవారం మాజీ మంత్రి, సినీ నటుడు నందమూరి హరికృష్ణ జయంతి, ఉప ముఖ్య మంత్రి, పవర్ స్టార్ పవన్ కల్యాణ్‌ల పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో జిల్లా టిడి పి అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, కళ్యాణదుర్గం ఎమ్మె ల్యే అమిలినేని సురేంద్రబాబు, ముఖ్యమంత్రి ప్రోగ్రాం





హరికృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ, పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి, సురేంద్రబాబు,తదితరులు

కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, ఉమ్మడి అనంతపురం జిల్లా టిడిపి అబ్జర్వర్ కోవెల మూడి నాని, టిడిపి రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ బీవీ వెంకటరా ముడు తదితరులు పాల్గొన్నారు. ముందుగా హరికృష్ణ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తూ . జోహార్ హరికృష్ణ అంటూ నినాదా లు చేశారు. అనంతరం పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భ ంగా కేక్ కట్ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మా ట్లాడుతూ ఎన్టీఆర్ కుమారు డిగా మాత్రమే కాకుండా చైతన్య రథం సారథిగా, ఎమ్మెల్యేగా, మంత్రిగా, సినీ నటుడిగా, నిర్మాతగా విభిన్న రంగాల్లో రాణిం చారన్నారు. హరికృష్ణ పేరు చెబితే పౌరు షం, కోపం గుర్తుకొ స్తాయన్నారు. ఆయన బ్రతికినన్ని రోజులు విలువలతోనూ, ఎన్ని కష్టాలు వచ్చినా వెనక్కు తగ్గని నైజంతో ఉన్నారన్నారు. మరో వైపు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిరంజీవి తమ్ముడిగా సినిమాల్లోకి వచ్చినా.. నెంబర్ వన్ స్థానానికి ఎదిగారన్నారు. రాజకీయాల్లో కూడా రాష్ట్ర భవిష్యత్ కోసం ముఖ్యమంత్రి చంద్రబా బుతో కలిసి పని చేసేందుకు ముందుకొచ్చారన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ భాగ స్వామ్యంలో ఆయన ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ఆయన మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని దగ్గు పాటి ప్రసాద్ ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పోతుల లక్ష్మి నరసింహులు, పరమేశ్వర్, కొండన్న, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్య దర్శి సుధాకర్ యాదవ్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామి దాస్, బెస్త సాధికార సమితి రాష్ట్ర నాయకుడు చేపల హరి, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, టిడిపి నాయకులు ఓంకార్‌రెడ్డి, దాడి మల్లికార్జున, ముస్తాక్, ఈడిగ నాగభూషణం, నాగార్జున, నెట్టెం బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చక్రి ఆధ్వర్యంలో రక్తదానం.. అన్నదానం

- ఘనంగా పవన్ జన్మదిన వేడుకలు



రక్తదానం చేస్తున్న దృశ్యం



సోన మసూరి బియ్యం పంపిణీ

**హిందూపురం సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు హిందూ పురం మండల జనసేన పార్టీ అధ్యక్షులు చక్రవర్తి(చక్రి) ఆధ్వర్యంలో మంగళ వారం వైభవంగా జరిగాయి. పట్టణంలోని పరిగి బస్టాండ్ లో ప్రత్యే కంగా ఏర్పాటు చేసిన శిబిరంలో కూటమి పార్టీల నాయ కులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. చక్రి తో పాటు ఎమ్మెల్యే కార్యదర్శి డాక్టర్ సురేంద్ర బాబు, జనసేన అసెంబ్లీ కన్వీనర్ ఆకుల ఉమేష్, తెలుగుదేశం పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు వడ్డే అంజనప్ప తదితరులు భారీ కేక్ ను కట్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించారు. జన సైనికులు పవన్ కళ్యాణ్ అభిమానులు 35 మంది రక్తదానం చేశారు. ఆ తర్వాత 38 కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 కేజీల చొప్పున సోనా మసూరి బియ్యం ప్యాకె ట్లను అందజేయడం విశేషం. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ తమ అభిమాన నాయకుని జన్మదిన వేడుకలను చక్రవర్తి సొంత ఖర్చుతో ఇంత పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలను చేయడం అందరికీ ఆదర్శనీయమని ప్రశంసించారు. అనంతరం మీడియాతో చక్రి మాట్లాడుతూ తమ ఆరాధ్య దైవం పవన్‌కళ్యాణ్ అన్నారు. ఆయన స్ఫూర్తితో సమాజ సేవా కార్యక్రమాలు రానున్న రోజు ల్లో మరింత పెద్ద ఎత్తున నిర్వహిస్తానని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పి ఏ బాలాజీ, డీఎస్పీ మహేష్, మున్సిపల్ చైర్మన్ రమేష్, కమిషనర్ మల్లికార్జున, పట్టణ టిడిపి అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, కౌన్సిలర్ రాఘవేంద్ర, సిఐలు రాజగోపాల నాయుడు, జనార్దన్, కరీం, జనసేన కార్యకర్తలు నల్లప్ప, ప్రభు కృప, వెంకటేష్, సుధాకర్, శంకర, కిషోర్, శివ, రాజు, రఘు, ఇందిరానగర్ విజయ్ ప్రభు, వెంకట చలపతి, యేసు, రాయల్ గాజుల నాగభూషణ, సింగిరెడ్డిపల్లి నాగరాజు, మోళి నాథ్ మొదలగు వారు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యోగుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం

- జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ



కారుణ్య నియామక పత్రాలను అందిస్తున్న జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ

**అనంతపురం సిటీ, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

ఉద్యోగుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. జిల్లా పరిషత్ పరిధిలో పని చేస్తూ మృతి చెందిన ఉద్యోగుల కుటుంబీకులకు కారుణ్య నియామకం ద్వారా 9 మందికి ఆఫీసు సబార్డినేటర్లుగా నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులను జారీ చేశారు. జడ్పీ కార్యాలయంలోని చైర్మన్ ఛాంబర్‌లో చైర్మన్ బోయ గిరిజమ్మ చేతులు మీదుగా కారుణ్య నియామక ఉత్తర్వులను అందించారు. ఈ సందర్భ ంగా ఆమె మాట్లాడుతూ.. తమ పాలక వర్గం హయాంలో కారుణ్య నియామ కాలతో అటెండర్ స్థాయి నుంచి ఎంపిడిఓ స్థాయి వరకు అర్హులైన అందరికీ పదోన్నతులు కల్పించడం సంతోషంగా ఉందన్నారు. ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా అధికారుల సహకారంతో తమ పాలక వర్గం పని చేస్తోందని ఆమె పేర్కొన్నారు. కారుణ్య నియా మకం ద్వారా ఉద్యోగాలు పొం దిన సిబ్బంది అంకిత భావం తో పనిచేసి సంస్థకు గుర్తింపు ను తీసుకురావాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమం లో జడ్పీ సిఇఓ శివశంకర్, డిప్యూటీ సీఈఓ వెంకట సుబ్బ య్య, ఏఓలు రియాజ్, విజయ్ భాస్కర్‌రెడ్డి, సీనియర్ అసిస్టెం ట్ లెక్కల శ్రీనివాసులతోపాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# దేశానికే ఆదర్శంగా పాలన అందించిన ఘనత మహానేత వైఎస్ఆర్‌దే

- కరువు సీమకు కృష్ణ జలాలు వైఎస్ఆర్ కృషితోనే సాధ్యమైంది
- ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు
- వర్ధంతి వేడుకల్లో వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి
- పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన పార్టీ నేతలు






వైఎస్ఆర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న అనంత, పార్టీ నేతలు, రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుస్తుల పంపిణీని చేస్తున్న అనంత

**అనంతపురం సిటీ, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

దేశానికే ఆదర్శంగా సంక్షేమ పథకానలు అందించిన ఘనత దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డికి మాత్రమే సాధ్యమైందని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి కొనియాడారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి వేడుకలను అనంతపురం నగరంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహానేత వైఎస్ఆర్ చిత్రపటానికి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ మంగమ్మ, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, పార్టీ నేతలతోపాటు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అదే విధంగా జిల్లా పరిషత్ కార్యాలయం ప్రాంగణంలోని మహానేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. కరువుకు నిలయమైన అనంతపురం జిల్లాకు కృష్ణ జలాలు తీసుకొచ్చిన మహోన్నత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి మాత్రమే అన్నారు. రాయలసీమకు కృష్ణ జలాల కోసం అనేక పోరాటాలు జరిగాయని, ఎన్టీఆర్ చంద్రబాబులు పునాధులకే పరిమితమైతే వైఎస్ఆర్ ముఖ్యమంత్రి అయ్యాక హంద్రీనీవాను పరుగులు పెట్టించి కృష్ణ జలాలను అందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేశారన్నారు. ఫీజు రీయెంబర్స్‌మెంట్ పథకాన్ని ప్రవేశ పెట్టి ఎంతో మంది పేద విద్యార్థులకు ఉన్నత చదువులు అందించి వారు నేడు అత్యున్నత స్థాయిలో నిలిచి వారి కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకునేలా సాయం అందించిన మహోన్నత వ్యక్తి వైఎస్ఆర్ అన్నారు. తండ్రి స్ఫూర్తితో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా అనేక ప్రజా సంక్షేమ పథకాలను అందించి తండ్రికి తగ్గ తనయుడుగా గుర్తింపు పొందారన్నారు. నేడు కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న కక్షపూరిత రాజకీయాలను ధీటుగా ఎదుర్కొంటామని ఆయన స్పష్టం చేశారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి బి.సి.రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. అదే విధంగా నగరంలోని 4వ రోడ్డులో స్పందన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనాధ శరణాలయంలో వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. అదే విధంగా తపోవనంలో లారీ డ్రైవర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. మహానేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా అనేక సేవా కార్యక్రమాలను ఏర్పాటు చేసిన నిర్వాహకులను అనంత అభినందించారు. ఆయా కార్యక్రమాల్లో పలువురు ప్రజా ప్రతినిధులు, వైసిపి రాష్ట్ర, జిల్లా, నగర నేతలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



వెన్నం శివారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో అనంత వెంకట రామిరెడ్డి

## నిమజ్జనానికి భారీ ఏర్పాట్లు

### 1300 మంది పోలీసులతో బందోబస్తు

### హిందూపురం డిఎస్పీ కేవీ మహేష్

**హిందూపురం టౌన్, ఆగష్టు 2 ప్రభాతవార్త**

హిందూపురం పట్టణంలో ఈనెల నాలుగవ తేదీ జరిగే వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు హిందూపురం డి.ఎస్.పి కెవి మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పి మహేష్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ హిందూపురంలో జరిగే నిమజ్జనానికి డీఎస్పీలు 20 మంది, సిఐలు 40 మంది, ఎస్పైలు 80 మంది, 1160 ఇతర సిబ్బందితో కలిపి మొత్తం 1300 మందితో భారీ ఏర్పాట్లు చేసినట్లు డిఎస్పి మహేష్ తెలిపారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలో చోటు చేసుకోకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా డిఎస్పి అన్నారు. నిమజ్జనం సందర్భంగా హిందూపురం పట్టణ ప్రజలు వినాయక మండపాల నిర్వహకులు పోలీసులకు సహకరించాలని కోరారు.

# ఉపాధ్యాయ దినోత్సవంకు బడ్జెట్ ఏది..?

- బడ్జెట్ రాక సతమతమవుతున్న జిల్లా విద్యాశాఖ

**అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా సెప్టెంబర్ 5న నిర్వహించే జిల్లా స్థాయి ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలకు నేటికీ బడ్జెట్ రాలేదు. దీంతో జిల్లా విద్యాశాఖ అధికారులు సతమతమవుతున్నారు. అనంతపురం జిల్లా విద్యాశాఖ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా జిల్లా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల డ్రామా హాల్‌లో నిర్వహిస్తోం ది. ఈ వేడుకల్లో దాదాపు 60 మందికిపైగా ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారికి జ్ఞాపిక, పూలమాల, శాలువా, సర్టిఫికెట్, పూర్ణఫలంతో సన్మానం చేయనున్నారు. ఇందుకు సంబంధించి వారం, పది రోజుల ముందే రూ.లక్ష బడ్జెట్‌ను సమగ్ర శిక్ష నుండి విడుదలు చేస్తున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ కార్యాలయం నుండి ఉత్తర్వులు వచ్చేది. అప్పుడు విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేవారు.

అయితే ఈ ఏడాది ( సెప్టెం బర్ 5) నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవానికి కేవలం రెండు రోజులు మాత్రమే సమయం ఉంది. కానీ ఇంతవరకు జిల్లా స్థాయి వేడుకలకు బడ్జెట్ విడుదల చేస్తున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ కార్యాలయం నుండి ఎలాంటి ఉత్తర్వు లు రాలేదని సమాచారం. అయితే ఈ వేడుకలకు ఇక రెండు రోజులు మా త్రమే సమయం ఉండడంతో జిల్లా విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు చేయ డానికి దిక్కుతోచక సతమతమవుతున్నారు. జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యా యులను సన్మానం చేయడానికి దాదాపు ఒక మెమొంటో రూ.300, ఒక శాలువా రూ.200, ఒక సర్టిఫికెట్ రూ.20, ఒక రోజు డ్రామా హాల్ అద్దె రూ.5 వేలు, వందలాదిమంది వచ్చే ఉపాధ్యా యులు కూర్చో వడానికి కుర్చీలు, స్నాక్స్, వాటర్, స్టేజ్ డెకరేషన్, స్టేజ్ మీద ఫ్లెక్సీ, బయట ఒక ఫ్లెక్సీ, ఫొటో షూటు తదితర ఏర్పాట్లకు దాదాపు రూ. లక్షకు పైగా ఖర్చు అవుతుంది. అయితే నేటికీ బడ్జెట్ పైన స్పష్టత రాకపోవడంతో జిల్లా విద్యా శాఖ అధికారులు సతమతమవుతున్నారు. జిల్లా స్థాయి ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలకు సంబంధించి బడ్జెట్‌ను విడుదల చేయ కపోవడంపై రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులపై ఉపాధ్యాయ సం ఘాల నాయకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఇప్పటికైనా స్పం దించి వెంటనే బడ్జెట్ విడుదల చేయాలని ఉపాధ్యాయ సంఘాల నాయ కులు కోరుతున్నారు. అయితే దీనిపైన రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పం దిస్తారా..? లేదా..? అన్నది వేచి చూడాల్సిందే.




డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ

**బడ్జెట్ రాలేదు: డీఈఓ ఎం.ప్రసాద్ బాబు :** జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీ జిల్లాస్థాయి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నాము. ఇందులో దాదాపు 60 మందికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందజేస్తున్నాము. అయితే ఇంతకు సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి బడ్జెట్ రాలేదు. త్వరలోనే వస్తుంది. ఏర్పాట్ల కోసం డీసీఈబీ నుండి రూ. లక్ష రూపాయలు అప్పు తీసుకున్నాము. బడ్జెట్ వచ్చిన తర్వాత ఆ అప్పును చెల్లిస్తాము.

# వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన డీఈఓ

- వ్యతిరేకించిన ఉపాధ్యాయ సంఘాల నాయకులు

**అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

నగరంలో ఉపాధ్యాయ భవనంలో మంగళవారం సాయంత్రము జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబు ఉపాధ్యాయ దినోత్సవానికి సంబంధించి ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి వివాదాస్పద వాక్యాలు చేశారు. ఈనెల 5వ తేదీ నిర్వహించే టీచర్స్ డే నిర్వహణకు ఇప్పటి వరకు బడ్జెట్ రాలేదు, గతేడాది కూడా రూ. లక్ష రూపాయలు మంజూరు చేసినట్లు ఉత్తర్వులు వచ్చాయి. అప్పుడు సమగ్ర శిక్ష నుండి రూ.లక్ష రూపాయలు తీసుకున్నాము. తిరిగి ఆ అమోంటు సమగ్ర శిక్షకు ఇప్పటివరకు వెనక్కి చెల్లించలేదు. కడప జిల్లాలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు అమోంట్ వసూళ్లు చేసి దానికి వచ్చే వడ్డీ తో టీచర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. అదేవిధంగా ఇక్కడ కూడా ఉపాధ్యాయ సంఘాల నాయకులు డబ్బులు వసూళ్లు చేసి, ఆ డబ్బును డిపాజిట్ చేసి అందుకు వచ్చే వడ్డీ తో ప్రతి ఏడాది టీచర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించుకోవచ్చు వివాదాస్పద వాక్యాలు చేశారు. దీనిని ఉపాధ్యాయ నాయకులు వ్యతిరేకించారు. మా కాళ్లకు మేము మొక్కన్నట్లు ఉంటుందని, మేము డబ్బులు వసూళ్లు చేసుకొని టీచర్స్ డే ను నిర్వహించుకునేటప్పుడు ఇక మీరెందుకు అని డీఈఓ ను ప్రశ్నించారు. ప్రభుత్వం నుంచి రూ.ఐదు రూపాయలు విలువచేసే శాలువా కప్పిన చాలు అని, డబ్బులు వసూళ్లు చేయాలని చెప్పడం ఏమి బాగాలేదని వ్యతిరేకించారు. అలా అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు డీఈఓ వాక్యాలను తప్పు పట్టారు. ఆఖరికి అనంతపురం డీవైఈఓ శ్రీనివాసరావు కలుగజేసుకొని డీఈఓ ప్రవేశపెట్టిన ప్రతిపాదనను వెనక్కి తీసుకుంటున్నట్లు చెప్పడంతో నాయకులు శాంతించారు. అంతకుముందు డీఈఓ ఉపాధ్యాయ దినోత్సవాన్ని విజయవంతం చేయడానికి ఉపాధ్యాయ సంఘాలు సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్లు మునీర్ ఖాన్, శ్రీనివాసులు, డిప్యూటీ డీఈవోలు శ్రీనివాసరావు, మల్లారెడ్డి, డీసీఈబీ సెక్రెటరీ గంధమనేని శ్రీనివాసులు, అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో నిమజ్జనాలు

**- ఉదయం 10 గంటలకు నిమజ్జనానికి వినాయకుడిని తరించాలి**

**- హిందూపురం డిఎస్పి మహేష్**



మాట్లాడుతున్న డిఎస్పి మహేష్

**హిందూపురం టౌన్ సెప్టెంబర్ 02 ప్రభాతవార్త**

హిందూపురం పట్టణంలో రేపు జరిగే వినాయక నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరగాలని హిందూపురం డిఎస్పి కెవి మహేష్ సూచించారు. మంగళవారం తన కార్యాలయంలో డీఎస్పీ మహేష్ మాట్లాడుతూ వినాయక మండపాల కమిటీ సభ్యులు ఉదయం 10 గంటలకు ప్రతి వినాయకుడిని నిమజ్జనానికి తరలించాలని, నిమజ్జనం రోజు అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిమజ్జనం రోజు ఉదయం 10 నుంచి ఔటర్ రింగ్ రోడ్డు ఆటోనగర్, చాలా సముద్రం క్రాస్, సేవ మందిరం వద్ద హెవీ వాహనాలు వచ్చేందుకు అనుమతి లేదని తెలిపారు. రహమత్పురం నుంచి కంచి కామాక్షి కళ్యాణ మండపం వద్ద కూడా ట్రాఫిక్ డైవర్ట్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని డిఎస్పి సూచించారు. వినాయక పాటలతో 70 డెసిబల్స్ కంటే లోపు ఉండేలా చూసుకోవాలని, శబ్ద కాలుష్యం వల్ల హృదయ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ప్రతి ఒక్కరూ దీనికి సహకరించాలని రాత్రి 12 గంటల తర్వాత స్పీకర్లు నిలిపివేయాలని తెలిపారు. నిమజ్జనం సమయంలో పోలీసు బలగాలు భద్రతా చర్యలు పటిష్టంగా చేపట్టడం జరుగుతుందని నిమజ్జనం రోజు అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినాయక మండపాల నిర్వాహకులు ప్రజలు అందరూ పోలీసులకు సహకరించాలని కోరారు.

## మరుపురాని నేత వైఎస్సార్



వైఎస్సార్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కొండూరు వేణుగోపాల్ రెడ్డి, తదితరులు

**హిందూపురం టౌన్ సెప్టెంబర్ 02 ప్రభాతవార్త**

రెండు తెలుగు రాష్ట్రాల్లో వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి మరపురాని నేతగా చెరగని ముద్ర వేసుకున్నారని హిందూపురం సీనియర్ నాయకుడు కొండూరు వేణుగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా పట్టణంలోని హిమాని కోల్డ్ స్టోరేజ్లో వైయస్ చిత్రపటానికి వేణుగోపాల్ రెడ్డి తదితరులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఎంతోమంది పేద ప్రజలకు ఖరీదైన వైద్యం చేయించి ప్రాణాలు నిలబెట్టారని అన్నారు, ఆపదలో ఆపన్నహస్తంలా 108,104 సేవలు అందుబాటులోకి ఇచ్చారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అలరించిన అంధురాలి గాన ప్రదర్శన

**హిందూపురం టౌన్ సెప్టెంబర్ 02 ప్రభాతవార్త**



పాటలు పాడుతున్న సాహసి

పట్టణంలోని డీ.బీ కాలనీలో యోయో బాయ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద అంధురాలైన సాహసీ నృత్య ప్రదర్శన, పాటలు అందరిని ఎంతగానో అలరించాయి. పరిగి మండలం సేవా మందిరం వద్ద ఉన్న అందుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న సాహసి అనిల్ కుమార్, శ్వేత దంపతుల కుమార్తె. సాహసి నృత్యంలో, సంగీతంతో పాటు భగవద్గీతలో మండల స్థాయిలో ఎన్నో బహుమతులు సాధించినట్లు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. గణపతి వారోత్సవాలలో భాగంగా సాహసి పెర్ఫార్మెన్స్ చూసిన ప్రతి ఒక్కరూ ఆమెను అభినందించారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**ముఖ్యఅతిథిగా హాజరైన జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి**



కేక్ కట్ చేస్తున్న చిలక మధుసూదన్ రెడ్డి

**తాడిమర్రి సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త)**

మండల పరిధిలోని పిన్నదరి గ్రామంలో మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం చేసి నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిలక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో మరెన్నో పుట్టినరోజులు జరుపుకొని ప్రజాసేవకు అంకితం అవ్వాలని ఆకాంక్షించారు. పిన్నదరి గ్రామంలో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి దూది జయ రామాంజనేయులు, రంగనాయకులు, మండల కన్వీనర్ ఎర్రమల మోహన్ గౌడ్, అశ్వర్థ, గోపాల్, శ్రీనివాసులు, శ్రీకాంత్, రాజు, రామచంద్ర, రంగారెడ్డి, రమణ పాల్గొన్నారు.

## నిధులు ఉన్న పూర్తికాని నాడు నేడు పనులు



ఎంపీపీ ఈరన్న

**అమరాపురం సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

మండలంలో నాడు నేడు కార్యక్రమంద్వారా గత వైకాపా ప్రభుత్వంలో మంజూరైన పనులకు, విడుదలైన నిధులు ఉన్న కూడా పనులు పూర్తి కాకపోవడం విచారకరం. మండలంలో దాదాపు కోటి 20లక్షలు నిధులు వివిధ పాఠశాలల ఖాతాలో ఉన్నట్లు,ఆ నిధులను సద్వినియోగం చేసుకుని పనులు పూర్తి చేసి పాఠశాలలను అభివృద్ధి చేయాలని అమరాపురం మండల ఎంపీపీ ఈరన్న అధికారులను కోరుచున్నారు.నిధులు ఉన్న కూడ పనులు చేయకపోవడం ద్వారా అభివృద్ధి పనులు కొంటుపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.గత వైకాపా ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్య మంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డినాడు నేడు పథకాన్ని ఎంతో ప్రతిష్మాత్మకంగా తిసుకువచ్చి మొదటిదశలో అనేక పాఠశాలలు అభివృద్ది చేసి చేసినట్లు అదేవిధంగా మిగిలిన వాటినికూడ రెండవ దశలో పూర్తి చేయడానికి నిధుల మంజూరు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం చొరవ తిసుకుని వెంటనే పనులు పూర్తి చేసి పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు.

## హ్యాండ్ క్రాఫ్ట్ డైరెక్టర్ గా ఎన్నికైన సోమశేఖర్

**- సన్మానించిన తెలుగు తమ్ముళ్లు**



స్టేట్ డైరెక్టర్ గా ఎన్నికైన సోమశేఖర్ సన్మానిస్తున్న టిడిపి శ్రేణులు

**గోరంట్ల సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

ఏపీ హ్యాండ్ క్రాఫ్ట్స్ డౌలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్గా (ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ). డైరెక్టర్ గా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన శుభ సందర్భంగా ఎన్నికైన గోరంట్ల మండల మాజీ కన్వినర్ సోమశేఖర్ ను మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మంగళ వారం పట్టణంలోని స్వగృహం కి వెళ్లి శాలువా పూలహారాలతో సత్కరించి ఇలాంటి పదవులు మరెన్నో పొందాలని కలియుగ దైవమైన వెంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తున్నామని ఆకాంక్షించారు. అనంతరం సోమశేఖర్ ను పార్టీ నాయకులు పూలమాలలు సేవలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ శ్రేణులకు తప్పక గుర్తింపు లభిస్తుంది అనడానికి ఇది ఒక నిదర్శనమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల సర్పంచ్ సరోజ నాగే నాయక్, టౌన్ కన్వీనర కక్కల రఘునాథ్ రెడ్డి ,వార్డ్ నెంబర్ నాగరాజు ,గిరిధర్ గౌడ్.షేక్ అజంతుల్లా, బొబ్బిలి రామ్మోహన, సింగిల్ విండో డైరెక్టర్ నబీ రసూల్, జయరాం ,దేవరకొండ ఉమా శంకర్, వాల్మీకి సోమశేఖర్, హగిసం భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్ వర్ధంతి వేడుకలు



వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు

**అమరాపురం సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన అమరాపురంలోని వైయస్సార్ విగ్రహం వద్ద మంగళవారం దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి వాగేష్ ,రాష్ట్ర వైకాపా బీసీ విభాగపు ఉపాధ్యక్షుడు హాలుకూరు కాంతరాజు ల ఆధ్వర్యంలో వైకాపా నాయకులు కార్యకర్తల సమక్షంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి వైయస్సార్ అమర్ రహే అని నినాదాలు నడుమ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ చేపట్టిన అనేక అభివృద్ధి సంక్షేమం ద్వారా ఎంతో మంది నిరుపేదలకు లబ్ది చేకూరిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోవైకాపా మండల కన్వీనర్ త్రిలోక్నాథ్ , ఎంపీపీ ఈరన్న, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, మాజీ కార్పొరేషన్ డైరెక్టర్ వీరక్యాతరాయప్ప, ఎంపీటీసీలు ధనుంజయ, నారాయణగౌడ్, హనుమంతరాయ, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఉప్పార్లపల్లి శివన్న, నాయకుడు అమరాపురం నారాయణ,మాజీ ఆలయ కమిటీ చైర్మన్ మంజు, మాజీ డీలర్ గొల్లమారనపల్లి రంగనాథ్ ,సర్పంచులు గోవిందప్ప వైస్ సర్పంచ్ సిద్దేశ్వర,పంచాయతీ వైకాపా కన్వీనర్లు జోగేంద్ర ,నాగేంద్రప్ప, రవి, రవీంద్ర, సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, పేలుబండ ప్రసాద్,జె కె మూర్తి, తిప్పయ్య, యంజారప్ప, వీరపసముద్రం నరసింహమూర్తి, మను,గాదీరప్ప,మల్లికార్జున,గజ, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్లు రామమూర్తి, మంజు, బీడీ మూర్తి, మైనార్టీ నాయకులు అన్వర్, ఇషాక్ పాల్గొన్నారు.

## ఘనంగా ఉపముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న నాయకుల దృశ్యం

**సోమందేపల్లి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని స్థానిక ఎన్టీఆర్ సర్కిల్లో జనసేన పార్టీ నాయకులు పెద్ద ఎత్తున రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు మంగళవారం మధ్యాహ్నం పట్టణ పురవీధులలో బైక్ ర్యాలీ చేపట్టి ఎన్టీఆర్ సర్కిల్లో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో సగర ఉప్పర రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరాముదు, తొగట వీర క్షత్రియ సంఘం మండల అధ్యక్షులు సిసిహరి దాస్, పట్టణ టిడిపి కన్వీనర్ వద్దే సూరి, జనసేన కన్వీనర్ జేబీ ఉల్లా, శాన్వి ఇంటర్నెట్ నాగరాజు, గంగాధర్, కోలప్ప, రామాంజనేయులు, వీర మహిళ, లక్ష్మి, ముఖ్యులుగా హాజరై రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని దశ దిశ గా మారారని అలాంటి వ్యక్తి ఉన్న జనసేన పార్టీలో కొనసాగడం తమకు ఎంతగానో ఆనందదాయకమన్నారు ఆయన పుట్టినరోజు సుఖ సంతోషాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో జనసేన కూటమి నాయకులు తదితర కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉప ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

**అగళి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడు కలను జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకు న్నారు. బస్టాండ్ ప్రాం తంలో కేక్ కట్ చేసి జరుపుకున్నారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు రమేష్ మాట్లా డుతూ జనసేన పార్టీపై ప్రజల్లో పూర్తిగా విశ్వాసం ఉందని, పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేగా రెండు చోట్ల ఓడి పోయినా కూడా ప్రజల్లో ఉండి ప్రజల కోసం పోరాటం చేశారని, విశాఖ ఉక్కు విషయంలో కావచ్చు, ఇతరాత్ర ప్రజా సమస్యలపై గళం వినిపించారని, ఎప్పుడు తన సొంత ఖర్చులతో, సినిమాలు తీస్తే వచ్చే డబ్బుతోనే, కష్టాల్లో ఉన్న ప్రజ లను ఆదుకుంటారని, అలాంటి మంచి మనిషి జన్మదిన వేడుకలను జరిపినట్లు తెలిపారు. 100 శాతం స్ట్రైక్ రేట్తో జనసేన విజయం సాధించిందని తెలిపారు.

## రైతు పక్షపాతి వైయస్సార్

**గాండ్లపెంట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

గాండ్లపెంట మండలంలో వర్ధంతి సందర్భంగా మాజీ మండల అధ్యక్షుడు తాతం జగన్ మాట్లాడుతూ రైతు పక్షపాతి వైయస్సార్ అని పేర్కొన్నారు అదేవిధంగా ఉచిత విద్యుత్తు అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసినటువంటి నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి ఒక్కడే అని అటువంటి నాయకుడిని ప్రజల్లో ఇప్పటికీ గుండెల్లో పెట్టుకొని ఆరాధిస్తున్నారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి భాస్కర్ రెడ్డి జిల్లాకోఆప్షన్ నెంబర్ ఫయాజ్ మండల కన్వీనర్ వైయస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

## జన రంజక పాలనతో మహానేతగా ఎదిగిన నేత వైఎస్సార్



వైఎస్ఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైసిపి నాయకులు

**బత్తలపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

జనరంజక పాలనతో మహానేతగా వైయస్సార్ ఎదిగారని బత్తలపల్లి మండల వైఎస్సార్సీపీ నాయకులు కొనియాదారు. వైఎస్ఆర్ 18వ వర్ధంతి సందర్భంగా బత్తలపల్లి నాలుగు రోడ్ల కూడలిలో మంగళవారం వైఎస్సార్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు మాట్లాడుతూ వైఎస్ భౌతికంగా లేకపోయినా జనం గుండెల్లో చిరస్థాయిగా ఉంటారన్నారు. 2004లో సీఎంగా బాధ్యతలు స్వీకరించాక ప్రజల మనిషిగా పేరు గడించారని, జనహృదయ నేతగా ఎదగారన్నారు. ఉమ్మడి రాష్ట్ర అభివృద్ధి కోసం వైఎస్ఆర్ కృషి చేశారన్నారు. వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర అభివృద్ధికి బాటలు వేశారని కొనియాడారు. పేదవాడికి విద్య, వైద్యాన్ని చేరువ చేసిన ఘనత వైఎస్ రాజశేఖర్ రెడ్డిదేనన్నారు. సామాన్యుడు కార్పొరేట్ వైద్యం అందుకునేలా ఆరోగ్య శ్రీతెచ్చారని, జడుగు. బలహీన వర్గాలు కూడా ఉన్నత చదువులు అభ్యసించేలా ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని తెచ్చారని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత వైఎస్ఆరేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటి సురేష్, నియోజకవర్గ కల్చరల్ వింగ్ ప్రెసిడెంట్ షరాబ్ యోగానంద ఆచారి, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, ఉపాధ్యక్షులు బ్యాళ్ల పెద్దయ్య, కో ఆప్షన్ మెంబర్ కరీంసాబ్, సర్పంచు చల్లా కరుణాకర్ నాయుడు, ఉప సర్పంచు కోళ్లమొర్రం చెన్నకృష్ణారెడ్డి, మాజీ సర్పంచు గోపాల్, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, నాయకులు గుర్రం నరసింహారెడ్డి, కుమ్మర పోతలయ్య, బండి వీరనారప్ప, బోయ సాంబ.. బిల్లే సూరీ, సంద్రా రామకృష్ణ, గవ్వల రమణ, రాఘవ, పోతలయ్య, మండల నారాయణ, దివాకర్రెడ్డి మల్లిరెడ్డి పాల్గొన్నారు.

## ఆశాడే సమావేశము,జాతీయ నేత్రదాన పక్షోత్సవాలపై అవగాహన



ఆచార్యులు మాట్లాడుతున్న వైద్యాధికారులు

**బత్తలపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాడే, జాతీయ నేత్రదాన పక్షోత్సవాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలకు వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 8 వ తారీకు వరకు సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా ఆశాలకు, సిబ్బందికి ఆరోగ్య కార్యక్రమాలపై ముఖ్యంగా పోషకాహారం పై, జాతీయ నేత్రదానం పై, క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు. నేత్రదానం చేయుటకు, మరణించిన వ్యక్తి కార్నియా స్వచ్ఛంగా, ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఒకరు నేత్రదానం చేయడం వల్ల ఇద్దరికీ కంటి చూపు లభిస్తుందని, వ్యక్తి మరణించిన 6 గంటల్లోపే నేత్రాలను తీయవలేనన్నారు. మీ చుట్టుపక్కల ఎవరైనా వ్యక్తి చనిపోతే ఆ వ్యక్తి కుటుంబ సభ్యులకు నేత్రదానం చేయనట్లు ప్రోత్సహించాలన్నారు. నేత్రదానం చేయదలచిన వారు జిల్లా కంటి బ్యాంకును సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్, డిపిహెచ్ఎన్ వీరమ్మ, ఆప్తాలమిక్ ఆఫీసర్ ఉరుకుందప్ప, సి హెచ్ ఓ రాజశేఖర్, సూపర్వైజర్స్ అశ్వర్థ నారాయణ, గౌరమ్మ, టీబి సూపర్వైజర్స్ బాషా,ఎరుకలప్ప ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నేత వైయస్సార్

**- పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర జనరల్ కార్యదర్శి సాదిక్వలి**

**అనంతపురం రూరల్, సెప్టెంబర్ 02 ప్రభాతవార్త**



వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న వైఎస్ఆర్సిపి నాయకులు

ఉమ్మడి రాష్ట్ర ప్రజల గుండెల్లో శిరస్థాయిగా నిలిచిన నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర జనరల్ కార్యదర్శి సాదిక్ వలి, వైఎస్సార్ సీపీ నాయకులు పేర్కొ న్నారు. పంచాయతీ రాజ్ విభాగం వైఎస్ఆర్సిపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ, ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ అధ్యక్షులు సాదిక్ వలి మరియు రుద్రంపేట పంచాయతీ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో మంగళ వారం రుద్రంపేట పంచాయతీ ఆలమూరు రోడ్డు చంద్రబాబు నగర్ సర్కిల్లో ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఎంపీటీసీ మహబూబ్ బీ, రుద్రంపేట పంచాయతీ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వెంకటేష్, బీసీ సెల్ నగర కార్యదర్శి ఆవేట రామ్మూర్తి, మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి,సుధీర్ రెడ్డి, రమణారెడ్డి, సంజీవులు, నాగరాజు అక్కమ్మ,జయమ్మ, కాజా పుట్టగడ్డ నాగరాజు, వెంకట రాముడు, పరంధామ పాల్గొన్నారు

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నేత వైయస్సార్



వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న వైఎస్ఆర్సిపి నాయకులు.

**అనంతపురం రూరల్, సెప్టెంబర్ 02,ప్రభాతవార్త**

ఉమ్మడి రాష్ట్ర ప్రజల గుండెల్లో శిరస్థాయిగా నిలిచిన నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని నియోజవర్గ సీనియర్ నాయకులు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు పేర్కొన్నారు. నియోజవర్గ వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు తోపుదుర్తి రాజశేఖరరెడ్డి,ఆధ్వర్యంలోమంగళవారం ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా నియోజవర్గంలోని వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి జిల్లా కార్యదర్శి నీరు గంటి నారాయణరెడ్డి, రాప్తాడు నియోజకవర్గ చేనేత విభాగ అధ్యక్షులు ఉట్టి బాలకృష్ణ, వైఎస్ఆర్సిపి నాయకులు మాధవ రెడ్డి, పూజారి రామ్మోహన్, భాను కోట శివ, మండల కన్వీనర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన డిప్యూటీ సిఎం జన్మదిన వేడుకలు

**-54 కిలోల భారీ కేక్ ఏర్పాటుతో వేడుక -మహిళలకు చీరలు పంపిణీ**



కేక్ కట్ చేస్తున్న కూటమి నాయకులు



పారిశుద్ధ్య మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**చిలమత్తూరు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

కారణజన్ముడు జనసేన అధినేత పవన్కళ్యాణ్ అని ఆ పార్టీ నాయకులతో పాటు పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సిఎం పవన్కళ్యాణ్ 54వ జన్మదిన వేడుకల సంబరాలు మంగళవారం ఎన్నడూ లేని విధంగా చిలమత్తూరులో జనసేన పార్టీ మరియు అభిమానుల ఆధ్వర్యంలో అంబరాన్నంటాయి. 54వ జన్మదినం సందర్భంగా ప్రత్యేక ఆకర్షణగా కర్ణాటక బాగేపల్లిలోని కేక్ పాయింట్ నుండి తయారు చేయించిన 54 కిలోల కేక్ను కూటమి నాయకులు కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న పురం పార్టీ ఇన్చార్జ్ ఆకుల ఉమేశ్, మండల కన్వీనర్ చిన్న ప్రవీణ్, మండల కన్వీనర్ శ్రీనివాసులు, మండల కో ఆర్డినేటర్ రంగారెడ్డి, నాయకులు లక్ష్మీనారాయణ, గౌరీశంకర్, తిప్పారెడ్డి, రామాంజినేయులు, పార్టీ జిల్లా నాయకులు రమణ, శ్రీనివాసులు తదితరులు మాట్లాడుతూ 100 శాతం స్ట్రైక్ రేట్తో విజయాలను సాధించి విమర్శకుల నోళ్ళు మూయించి ప్రస్తుతం రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం సిఎం చంద్రబాబు వెంట పయనిస్తూ మంత్రిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సాధిస్తూ ముందుకెళుతున్నారన్నారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో దాదాపు 500 మంది మహిళలు, ప్రత్యేకంగా పారిశుద్ధ్య మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అదేవిధంగా 800 మందికి చికెన్ బిర్యానిని ఆ పార్టీ నాయకులు అందచేశారు. అభిమానులు, పార్టీ కార్యకర్తలు, యువకులు బాణసంచా పేల్చి తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఫాదర్ దేవదాస్ కుటుంబానికి అండగా ఉంటాం

**- జిల్లా పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు.**



ఫాదర్ దేవదాసు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం.

**అనంతపురం రూరల్, సెప్టెంబర్ 02 ప్రభాతవార్త**

ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పాస్టర్ ఫాదర్ దేవదాస్ కుటుంబానికి జిల్లా పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అండగా ఉంటుందని ఆ సంఘం అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు, అసోసియేషన్ సభ్యులు తెలిపారు. డిస్ట్రిక్ట్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు శ్రీ సత్య సాయి జిల్లా ఓ. డి. సి. మండలము లో రోడ్డు ప్రమాదంలో మరణించిన రెవరెండ్ ఫాదర్ దేవదాస్ స్వగృహము లో జరిగిన ఆదరణ సభలో పాల్గొని వాక్య పరిచర్య జరిపించారు. అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాస్టర్. పీ మార్కు, సెక్రెటరీ పాస్టర్. జి ఆర్ ఆనంద్, జాయింట్ సెక్రెటరీ పాస్టర్. వి. మనష్షే, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాస్టర్. జహంగీర్ జాషువా, మరియు పాస్టర్ ఫిలిప్ కుటుంబ ఆదరణ కొరకు ప్రార్థించారు. అసోసియేషన్ తరపున 30 వేల రూపాయలు ఆర్థిక సహాయము అందజేశారు. ఆర్థికంగా సహకరించిన అసోసియేషన్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

**అనంతపురం రూరల్, సెప్టెంబర్ 02 ప్రభాతవార్త**



వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసిన నివాళులర్పిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్ మండలం కట్టకిందపల్లి గ్రామంలో శ్రీ సత్యసాయి జిల్లా కార్యదర్శి నీరు గంటి నారాయణరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు తోట శివారెడ్డి ఆధ్వర్యంలో దివంగత నేత ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, జోహార్ వైయస్సార్ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టెన్నికాయిట్లో తాడిమర్రి విద్యార్థినిల ప్రతిభ

**- జిల్లా జట్టుకు ఎంపికైన షర్మిల, వర్షిత, శరణ్య, అర్చన**



టెన్నికాయిట్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థునీలు

**తాడిమర్రి సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త)**

టెన్నికాయిట్ పోటీల్లో తాడిమరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన షర్మిల, వర్షిత, శరణ్య, అర్చన, మంచిప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. ఆగస్టు 31 వ తేదీన అనంతపురం జూనియర్ కాలేజ్ లో జరిగిన జిల్లా స్థాయి టెన్నికాయిట్ పోటీలో విజయం సాధించిన విద్యార్థినిలు సెప్టెంబర్ 13, 14,న కోనసీమ జిల్లా మండపేటలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి, అరుణ పి,డి అమరాంజనేయులు పీఈటి ప్రతాప్ తో పాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినిల తల్లిదండ్రులుహర్షంవ్యక్తం చేశారు. మండపేట లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎదగాలని మండల ప్రజలు ఆకాంక్షిస్తూ విద్యార్థినులను అభినందించారు.

# దళితుల భూములకు రక్షణ కల్పించండి

కూడేరు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

మండల పరిధిలో దళితుల భూములపై కొంతమంది అగ్రకులాలకు చెందిన వారు భూసాములు దళితుల భూములు ఎన్నో సంవత్సరాలుగా భూమి సాగులో ఉంటూ ఉండగా కొంతమంది భూస్వాములు దౌర్జన్యపరులు దళితుల భూములు లాక్కోవాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని, ఎంఆర్పి ఎస్ అనంతపురం జిల్లా ఇన్‌చార్జ్ ముమ్మిడి వరపు చిన్న సుబ్బారావు, ఆదేశాల మేరకు కూడేరు మండలం నందు ఎక్కువగా దళిత భూముల పై సమస్యలు జరుగుతున్నాయని తెలియజేయడముతో మంగళ వారం కూడేరు మండల తాసిల్దార్ కార్యాలయమునకు రావడం జరిగిందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు హరి గోపాల్ విలేకరులకు తెలియజేశారు. మండల తాసి ల్దార్ కార్యాలయంలో అధికారులు ఎవ్వరూ అందుబాటులో లేకపోవడం తో వారు ఆవేదన చెందారు,

దళితుల సమస్యలపై అధికారులకు తెలియజేస్తామని వస్తే అధికారులు అందుబాటులో లేకపోవడం మండల ప్రజలు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు హరి గోపాల్ మాదిగ, మండల అధ్య క్షులు విజయ్ భాస్కర్ మా దిగ, సింగనమల మండల అధ్యక్షుడు రామాంజ నేయులు, ఎంఎస్పి ఉరవకొండ నియోజ కవర్గం ఇంచార్జ్ కూడేరు రాజు మాదిగ, సింగనమల నియోజక వర్గం కన్వీనర్ చిన్న జలాల పురం ఓబులేసు మాదిగ కూడేరు మం డల వర్కింగ్ ప్రెసిడెంట్ గణేష్ మాదిగ, సీనియర్ నాయ కులు కరట్లపల్లి రామాంజనేయులు, కూడేరు లక్ష్మన్న, వన్నూరు స్వామి సత్య మయ్య, కరట్ల పల్లి విజయ్ కుమార్, రాయదుర్గం నియోజకవర్గం అధ్యక్షులు గల గల శ్రీను మాదిగ, గుమ్మగట్ట మం డల గౌరవ అధ్యక్షులు గలగల రాజుమాదిగ, రాయదుర్గం యువసేన నాయకుడు సవారప్ప మాదిగ, భూమి బాధితులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఆర్పిఎస్ జిల్లా నాయకులు

# పారిశుద్ధ్య పనులను పరిశీలించిన డిఎల్‌డిఓ నాగశివలీల

ఆత్మకూరు సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

మండల కేంద్రంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను డివిజనల్ అభివృద్ధి అధికారిని నాగశివలీల మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎల్‌డిఓ పారిశుద్ధ్య కార్మికులు ఏ విధంగా చెత్త సేకరణ చేస్తున్నారన్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామస్థులకు చెత్త సేకరణ వల్ల కలిగే ప్రయోజనాలును వివరించా రు. పరిశుభ్రంగా లేకపోతే కలిగే అనర్థాలను తెలిపారు. గ్రామాల యందు ప్రజలు వారి ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకొని కాలువల్లో చెత్త వేయడం, రోడ్లుపై చెత్త వేయడం వంటి పనులు చేయకుండా గ్రామపంచాయితీ పరిశుభ్రంగా ఉంచుటకు సహకరించాలని, ప్రజలు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని తెలపడం జరిగింది. పరిశుభ్రత ఎక్కడ ఉంటుందో అక్కడ ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని. వ్యాధులకు అనవసరంగా డబ్బు ఖర్చు పెట్టే అవకాశం లేకుండా ఉంటుందని తెలిపారు. అనంతరం పి.యాలేరు గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేప ట్టిన స్వ మిత్ర సర్వేను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. సచివాల యంను సందర్శించి హాజరు తప్పని సరిగా నిర్ణయించిన సమయం లోపల హాజరు వేయాలని, ప్రజలకు ఉత్తమ సేవలు అందించుటకు కృషి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యంపిడిఓ లక్ష్మినరసింహ, డిప్యూటి ఎంపిడిఓ కామక్క, పంచాయితీ కార్యదర్శులు సాదిక్ వలి, రామాంజినే యులు, మల్లేష్, సచివాలయ సిబ్బంది భాషా తదితర సిబ్బంది పాల్గొన్నారు.


పారిశుద్ధ్యపనులను పరిశీలిస్తున్న డిఎల్‌డిఓ నాగశివలీల,సిబ్బంది

# రైతు బాంధవుడు వైయస్సార్... మండల అధ్యక్షులు

బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

రైతు బాంధవుడు దివంగతనేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి అని వైయస్సార్ మండల అధ్యక్షులు గువ్వల శ్రీకాంతురెడ్డి అన్నారు. మంగళ వారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ముసలమ్మకట్ట వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహానికి 16వ వర్ధంతి సందర్భంగ పూలమాల లువేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లడుతూ రాజశేఖ ర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మెట్టమెదట రైతులకు ఉచిత విద్యుత్ అందించిన మహానాయకుడు వాటితోపాటు అనేక సంక్షేమపథకాలు ఆరోగ్యశ్రీ, విద్యార్థులకు ఫీజురీఎంబర్స్మెంట్, పేదలకు భూపంపిణీ, ఇంటి పట్టాలు, పక్కాగృ హాలు తదితిర సంక్షేమ పథకాలను అందించి పేదల గుండెల్లో చిరస్మాయిగా వైయస్సార్ నిలిచారని కొనియాడారు. భౌతికంగా ఆయన లేనప్పటికి ఆయన అందించిన సంక్షేమ పథకాల రూపంలో బతికే ఉంటా దన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గువ్వల శ్రీకాంతురెడ్డి తోపాటు వైసీపి నాయకులు పూల నారా యణస్వామి, ముత్యాలుశీనా, పెద్దకొండయ్య, నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలు సర్పంచు పార్వతి, వైయస్సార్ ఎస్సీ సెల్ జిల్లా జనరల్ సెక్రటరీ వరికూటి కాటమ య్య, నియోజకవర్గం ఎస్టీసెల్ అధ్యక్ష లక్ష్మి నారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు వడియంపేట అంజి ,మండల బిసి సెల్ అధ్యక్షులు చెరుకూరి ఆదినారాయణ, మండల యూత్ కన్వీనర్ పూల రంగనాథ్, కాల్వ నారాయణ స్వామి, చెదుళ్ళ సర్పంచు శ్రీనివాసురెడ్డి, వెంకటాపురం నాగేష్, రగు, రోటరీపురం నాగ, నాగరాజు, రంగా, బూసి, నాగలింగా, కడ్డీల వెంకటేష్, అంకే నాగరాజు, నిమ్మల భాస్కర్, ఈదుల చిన్నా, ఈదుల వెంకటేష్, తదితిరులు పాల్గొన్నారు.


వైయస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు

# ఇంటిపట్టాలు మంజూరు చేయాలని సిపిఐ నిరసన కార్యక్రమం

బుక్కరాయసముద్రం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం పంచాయితీ పరిదిలోని పలుకాలనీల్లో తలెత్తిన స్థానిక సమస్యల పై మంగళవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం మండల కార్యదర్శి బండి రామక్రిష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగ సిపిఐ జిల్లా కార్యదర్శి పాల్యం నారాయణస్వామి, నియోజకవర్గం క్యాదర్శి టి.నారాయణస్వామి, సహాయకార్యదర్శి మర్రిస్వామి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా అధ్యక్షులు మాట్లడుతూ పంచాయితీ పరిదిలోని కెవియస్‌నగర్, గిరిప్రసాద్‌నగర్, వీరభద్రకాలని నందు ఎన్నో ఏళ్ళగా ఇంటిపట్టాలు లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నో ప్రభుత్వ లు మారినా పేదలకు ఇంటిపట్టాలు మంజూరుచేయలేదు, కూటమి ప్రభు త్వమైనా ఇంటిపట్టాలు మంజూరుచేసి పక్కాఇళ్ళు నిర్మిస్తారని మండల తహశీల్దార్‌కు శ్రీధర్‌మూర్తికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తహ శీల్దార్ మాట్లడుతూ పేదలకు న్యాయంచేస్తానని నావంతు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. ఇంటి స్థలాలతోపాటు కాలనీల్లో డ్రైనేజులు, తాగునీటి సమస్యలు ఉన్నాయని తెలిపా రు. ఉపాధి హామీపథకంలో అవినీతి జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఇంతవరకు హెచ్ఎల్సి కెనాల్‌కు సాగునీరు అందించలేదన్నారు.

సాగు నీరులేక రైతులు సకాలంలో పంటలు పెట్టలేక పోతున్నారు. అని సమ స్యలతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్‌కు అందజే శారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మండల సహాయ కార్యదర్శి బండారు రామాంజినేయులు, ఆనంద్, సుంకన్న, సద్దాం, రామా ంజినేయు లు ,శ్రీనివాసు రావ్, చిన్నతిరుపతయ్య, ఈశ్వర్, బాస్క ర్, రైతు సంఘం మండల కార్యదర్శి వెంకటరాముడు, మహిళాసమాఖ్య నాయుక రాలు లక్ష్మిదేవి, హాజీబి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శ్రీనివా సులు, రైతు సంఘం అధ్య క్షులు రామాంజనేయులు తదితిరులు పాల్గొన్నారు.


తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఐ నాయకులు

# ఘనంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు

ఆత్మకూరు సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు మంగళవారం ఆత్మకూరు మండలంలో ఘన ంగా జరిగాయి. వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చి వైయస్ఆర్‌సీపీ మండల నాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి అహర్నిశలు కృషి చేశారని, రైతులకు ఉచిత విద్యుత్ అందించడంతోపాటు ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించి పేదల హృదయాలల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. ఆ మహనీయుడు మన మధ్య లేకున్న ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త నడుంబిగించి ముందుకెళ్లాలిని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాలపోతన్న, యంపిపి హేమలత, మాజీ కన్వీనర్ నరసింబహరెడ్డి, మేజర్ పంచాయితీ సర్పంచ్ వరలక్ష్మి, వైఎస్ యంపిపిలు నీలిమరెడ్డి, విజయ్‌కు మార్, మండల యూత్ కన్వీనర్ గూలి కొండారెడ్డి, మండల వైసీపీ నాయకులు చంద్రశేఖ ర్‌రెడ్డి, యన్నం ఫణిరెడ్డి, మాజీ జడ్‌పిటి సి మధుసూదన్, ఫణిరెడ్డి, అతికిరెడ్డి, వాసుదేవరెడ్డి ,లక్ష్మినారా యణరెడ్డి, తలారి సోమశేఖర్, ఎగ్గిడి, నాగరాజు, వన్నూరప్ప, వరాల సర్ధానప్ప, ఒగ్గుల ఈశ్వర య్య, బేల్దారి రామాంజినేయులు, వార్డ మెంబర్ ఈశ్వరయ్య, పెద్దన్న, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


దివంగత ముఖ్యమంత్రి విగ్రమానికి నివాళులర్పిస్తున్న వైసీపీ నాయకులు

# నేటి నుంచి అండర్-19 క్రికెట్ టోర్నీ

## - ప్రారంభించనున్న జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

ఆర్డిటి క్రీడా మైదానం వేదికగా బుధవారం నుంచి ఏసిఏ అండర్-19 క్రికెట్ టోర్నీ ప్రారంభం కానుంది. ఏసిఏ ఆధ్వర్యంలో ఆంధ్ర సెక్రెటరేట్, ఆంధ్ర ప్రెసిడెంట్ టీం, మధ్యప్రదేశ్, బరోడా జట్ల మధ్య డబుల్ రౌండ్ రాబిన్ లీగ్ విధానంలో క్రికెట్ టోర్నీ నిర్వహించనున్నారు. అనంతపురం క్రికెట్ గ్రౌండ్‌తోపాటు రాయలసీమ క్రికెట్ గ్రౌండ్‌లో ఈ మ్యాచ్‌లు జరగను న్నాయి. జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ బుధవారం లాంఛనంగా టోర్నీని ప్రారంభించనున్నారు. తొలిరోజు ఆంధ్రప్రెసిడెంట్, బరోడా జట్ల మధ్య ఒక గ్రౌండ్‌లో, ఆంధ్రసెక్రెటరీ, మధ్య ప్రదేశ్ జట్ల మధ్య మరోగ్రౌండ్‌లో టోర్నీలు జరగనున్నట్లు ఏడిసిఏ కార్యదర్శి భీమలింగారెడ్డి పేర్కొన్నారు.


అండర్-19 పోటీలకు సిద్ధమైన ఆర్డిటి స్టేడియం

# మాజీ సిఎం జగన్‌ను కలిసిన రమేష్‌రెడ్డి


జగన్‌ను కలిసిన రమేష్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మంగళవారం వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇడుపులపాయ పర్యటన సందర్భంగా ఆయనను రమేష్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

# ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటీస్ మేళ

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

పిఎం నేషనల్ అప్రెంటిస్ మేళాకు ప్రభుత్వ, ప్రైవేట్ ఐటిఐల్లో పాసైన విద్యార్థులు ఈ నెల 8న ఉదయం 10:00 గంటలకు హాజరై నమోదు చేయించుకోవాలని ఐటిఐ ప్రిన్సిపాల్ పి.రాయపురంరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఐటిఐ మార్క్ మెమో, ఎన్‌టిసి సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డు, 2 ఫోటోలు, పాన్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ లేదా రేషన్‌కార్డు, బ్యాంక్ పాస్ బుక్, క్యాస్ట్ సర్టిఫికెట్‌తో కలిసి మూడు సెట్లుతో హాజరవ్వాలని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి అభ్యర్థి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ మేళాకు ఐటిఐ పాసైన, 2025లో పరీక్షలు రాసిన వారు సైతం హాజరు కావచ్చు అన్నారు.

## వెలగని వీధి దీపాలు కమ్ముకున్న చీకట్లో కాలనీవాసులు !

### - మండల కేంద్రంలో వీధిదీపాల నిర్వహణలో అలసత్యం!

రాప్తాడు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

మండల కేంద్రంలో గత 2నెలలుగా నీలకంఠేశ్వర వీధి ప్రధాన రహదారుల్లో వీధిలైట్లు లేక పురవీధులు అంధకారంలో మగ్గుతున్నాయి. అధికారులు వీధి దీపాల నిర్వహణను విస్మరించడంతో వీధులు చీకట్లో కమ్ముకుంటున్నాయి అసలే చైన్ స్నాసింగులు, దొంగల భయం, వీధి కుక్కల దాడితో హడలెత్తుతున్న నేపథ్యంలో పరిసరాలలో వీధిలైట్లు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా రాత్రిపూట ప్రజలు సంచరించాలంటే పాముల బెడదతో బెంబేలెత్తుతున్నారు. ప్రధానంగా కాలనీవాసులు బిక్కు బిక్కుమంటూ రాత్రి వేళల్లో రాకపోకలు సాగిస్తున్నారు, ఇప్పటికైనా మండల పరిషత్ అభివృద్ధి అధికారి, పంచాయితీ కార్యదర్శి వెంటనే స్పందించి నియోజకవర్గ కేంద్రంలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ప్రజలు పదే పదే కోరుతున్నారు.


వీధి దీపాలు వెలగక చీకట్లో కాలనీ వాసులు

# లీడర్‌షిప్ ఓరియంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

రాయలసీమ జిల్లాలకు పిఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల లీడర్‌షిప్ ఓరియంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ 2 రోజులపాటు (01.09.2025 నుండి 02.09.2025 వరకు) రెసిడెన్షియల్ మోడ్‌లో నిర్వహించారు. ప్రాంతీయ స్థాయిలో రాయలసీమ జిల్లా పీఎం పాఠశాలల ప్రధానోపాధ్యాయుల శ్రీ7 కన్వెన్షన్ హాల్‌లో రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శైలజ హాజరై, పిఎం శ్రీ పాఠశాలలకు సంబంధించిన లీడర్‌షిప్ స్కిల్స్, సెల్ఫ్ డిఫెన్స్, స్కిల్ ఎడ్యుకేషన్, కెరీర్ గైడెన్స్, 39 ఆక్టివిటీస్ తదితర అంశాలపై ఇక్కడ నేర్చుకున్న అంశాలు పాఠశాల స్థాయిలో 100 శాతం అమలు పరుచుటకు తగు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. విద్యార్థులు ఈ కార్యక్రమాల ద్వారా పూర్తి స్థాయిలో ప్రయోజనం పొందేందుకు ప్రధానోపాధ్యాయులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతపురము జిల్లాలో 42 పాఠశాలలో అమలులో అమలలో ఉన్నది, అదనముగా ఈ సంవత్సరం రెండు పాఠశాలలకు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సిమాట్ లెక్చరర్లు, ఆరు జిల్లాల ఎఎంఓ, స్పోర్ట్స్ సెక్రటరీలు పెద్దిరెడ్డి, బొమ్మయ్య, ఎఎంఓ పనిరాజు, జిసిడిఓ కవిత, ఎస్ఎస్ఎ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ ప్రజల మదిలో చెరగని ముద్ర వేసుకున్నారు

## - మార్కెట్‌యార్డుమాజీచైర్మన్ భోగతి నారాయణరెడ్డి. వైసిపి జిల్లా అధికార ప్రతినిధి పసుపులేటి పద్మావతి

యల్లనూరు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనులతో దివంగత ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల మదిలో చెరగని ముద్ర వేసుకున్నారని మార్కెట్‌యార్డుమాజీచైర్మన్ భోగతి నారాయణరెడ్డి, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి పసుపులేటి పద్మావతి పేర్కొన్నారు. వైఎస్ఆర్ 16వ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో వున్న వైఎస్ఆర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల పక్షపాతి వైఎస్ ఆర్ అన్నారు. పేదల అభ్యున్నతి కోసం ఫీజు రీయింబర్స్ మెంట్, ఆరోగ్య శ్రీ, రైతులకు ఉచిత విద్యుత్, ఇలా అనేక పథకాలు అమలు చేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శివశంకర్, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు కిరణ్‌కుమార్, వైకాపా నాయకులు హరిచంద్రరెడ్డి, దొడ్లో ఓబులేసు, వనం రవి, జాఫర్, తిరుపాల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, తాయన్న, బాష, హాజీవలి, తదితరులు పాల్గొన్నారు.


వైఎస్ఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న భోగతి నారాయణరెడ్డి


నివాళులు అర్పిస్తున్న పసుపులేటి పద్మావతి

# కూడేరు మండల వ్యాప్తంగా ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

కూడేరు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం మరియు జనసేన పార్టీ అధ్యక్షులు అయిన శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను జనసేన నాయకులు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కన్వీనర్ నగేష్ మరియు మండల ప్రధాన కార్యదర్శి కూడేరు వాటర్ శివ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు స్కూల్స్, ప్రభుత్వ కార్యాలయాలు, రోడ్ల వెంబడి చెట్లను నాటడం జరిగింది. తిమ్మాపురం పంచాయతీ కరుట్లపల్లి గ్రామంలోని సచివాలయం నందు భారీ కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రజల సంక్షేమం కోరకు, రాష్ట్ర అభివృద్ధి కొరకు పవన్ కళ్యాణ్ అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ఆయన బాటలోని మండల అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని జనసైనికులకు మండల ఉపాధ్యక్షులు జి సాయికుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తలుపూరు శివ, కొమ్మల మహేష్, నవనీత్, సుజిత్ జనసైనికులు, ప్రజలు పాల్గొన్నారు.


పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

# ఏపీటీఎఫ్ నార్పల మండలం నూతన కార్యవర్గం ఎన్నిక

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

ఏపీటీఎఫ్ నార్పల మండలం నూతన అధ్యక్షులుగా బి.హనుమంతు ప్రధాన కార్యదర్శిగా శివారెడ్డి, గౌరవ అధ్యక్షులుగా సుధాకర్ గౌరవ సలహా దారులుగా వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాయల వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సిరాజు ద్దీన్, రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి.నర్సి ంహులు. ఎన్నికల అధికారులు సర్దార్ వలి, వెంకటరమణ, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ వన్నప్ప, సీనియర్ నాయకులు వేణుగోపాల్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు ఎల్లప్ప, జిల్లా కౌన్సి లర్స్ నాగభూషణ, రంగప్ప, ఉపాధ్యక్షులు నాగేంద్ర, ఉజ్జినప్ప గి.రాజు, కార్యద ర్శులు కోదండరాం శివయ్య, రవి, ఆడిట్ కమిటీ సభ్యులు సూర్య ప్రకాష్ గుప్తా, కిషోర్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్నికైన వారిని సన్మానిస్తున్న దృశ్యం

# అసిస్టెంట్ ఐఈడీ పోస్ట్ కు దరఖాస్తులు ఆహ్వానం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా సమగ్రశిక్ష ప్రాజెక్టు కార్యా లయంలో అసిస్టెంట్ ఐఈడీ పోస్ట్ కు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఏపీసీ శైలజ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టుకు ఈ నెల 2వ తేదీ నుండి 6వ తేదీ వరకు ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవా లన్నారు. 8వ తేదీ దరఖాస్తులు పరిశీలిస్తామని, 10వ తేదీ ఇంటర్వ్యూలు నిర్వహి స్తామన్నారు. ఈ పోస్ట్ కు స్కూల్ అసిస్టెంట్లకు 5 ఏళ్ల సర్వీసు, ఎస్జీటీలకు 8 ఏళ్ల సర్వీసు ఉండాలని, పీజీ పూర్తి చేసి డీఎడ్ లేదా బీఈడ్ చేసి ఉండాలని, లేదా ప్రత్యేక విద్యలో 4990 రోజులు ఫౌండేషన్ కోర్సు చేసిన ప్రభుత్వ, జెడ్పీ, మునిసిపల్ మేనేజ్మెంట్ టీచర్లు అర్హులన్నారు. కావున అర్హులైన ఉపాధ్యాయులు గడువులో దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలను అనంతపురం సమగ్రశిక్ష బ్లాగ్ స్పాట్ లో పొందాలని సూచించారు.

# ఆశా వర్కర్ల కమిటీ సమావేశం


సమావేశంలో పాల్గొన్న దృశ్యం

పుట్లూరు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

పుట్లూరు మండల కేంద్రంలో నాగేంద్రమ్మ అధ్యక్షతన మంగళ వారం ఆశా వర్కర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు సూరి, ఉమాగౌడ్ మాట్లాడుతూ ఆశా వర్కర్లపై పని భారం పెరగడంతో వారు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పనికి తగిన వేతనం అందకపోగా, కనీస వేతనం 26 వేలు రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లను రాత్రి పూట కూడా విధులు నిర్వహింపజేయడం దుర్మార్గమైన చర్యన్నారు. ఇటీవలి కాలంలో ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు ఆశా వర్కర్లపై మరింత పని భారం పెంచుతున్నారని, సెలవులు అడగాలంటే అయిదారు మంది అధికారుల వద్ద అనుమతి తీసుకోవాల్సి రావడం సరికాదన్నారు. పుట్లూరు మండలంలో ఈ అన్యాయ పద్ధతి కొనసాగుతోందని విమర్శించారు. రాత్రి పూట డ్యూటీలు వేయడం అనేది అన్యాయమని, ఇదే పరిస్థితి కొనసాగితే ఆశా వర్కర్లు సిఐటియు నాయకులతో కలిసి యుపిహెచ్‌సిని ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం ఆశా వర్కర్లు మరియు సిఐటియు నాయకుల సమక్షంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో అధ్యక్షురాలిగా శివమ్మ, కార్యదర్శి నాగేంద్ర, ఉపాధ్యక్షురాలు నాగలక్ష్మి, సహాయ కార్యదర్శి విజయలక్ష్మి, కోశాధికారి పెద్దక్కలతో పాటు మరో పది మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు హనుమంతురెడ్డి (వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు), సూరి, భాస్కర్, రాఘవరెడ్డి (సిఐటియు మండల కార్యదర్శి), వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పెద్దయ్య, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామికి పంచామృతాభిషేకాలు

తాడిపత్రిరూరల్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని కడపరోడ్డులో వెలసిన శ్రీయోగివేమన ఆశ్రమంలో ఆంజనేయస్వామికి మంగళవారం ఆశ్రమ నిర్వాహకులు విష్ణుస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకాలు, వివిధ పుష్పాలు, వడమాలలతో అలంకరణ, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకు న్నారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.


ఆంజనేయస్వామికి పూజలు నిర్వహించిన దృశ్యం

# వైఎస్ఆర్ పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని వైకాపా నాయకులు పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా వైకాపా నాయకులు పెద్దఎత్తున స్థానిక వైఎస్ఆర్ విగ్రహం వద్దకు చేరుకుని పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ఎంతో మంది నిరుపేదలకు ఆయన పరిపాలనలో ఆర్థిక చేయూతనందించారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఆరోగ్యశ్రీ పథకం, 108, 104 సేవలను తీసుకొచ్చారని కొనియాడారు. ఫీజు రీయంబర్స్‌మెంట్ పథకం ప్రవేశపెట్టి పేద విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో వున్నారంటే దానికి కారణం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చలువేనని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్‌రెడ్డి, వైసిపి రాష్ట్ర నాయకుడు ఫయాజ్‌బాషా, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


: వైఎస్ఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు


**OFFICE OF THE RECOVERY OFFICER - I/II**
**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)**
**1st Floor, Triveni Complex, Abids, Hyderabad 500001**

**DEMAND NOTICE**

**NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.**

RC/946/2024 01-09-2025

**Union Bank Of India (E-Corporation Bank)**
**Versus**
**Jakkannagari Chandrasekhar**

To
**(CD 1) Jakkannagari Chandrasekhar, S/o Late Sankaraiah, Occ: Business D.No.1-41, Near Main Road, Belguppa Village And Mandal, Anantapur-517541**
This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed **by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)** in **OA/538/2023** an amount of **Rs 32,03,493.16 (Rupees Thirty Two Lakhs Three Thousand Four Hundred Ninety Three And Paise Sixteen Only)** along with pendentelite and future interest @ 11.65 % Simple Interest Yearly w.e.f. **30/05/2023** till realization and costs of **Rs 83,000 (Rupees Eighty Three Thousands Only)** has become due against you (Jointly and severally/ Fully/Limited).
**2.** You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
**3.** You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
**4.** You are hereby ordered to appear before the undersigned on **22/09/2025** at 10:30 a.m. for further proceedings.
**5.** In addition to the sum aforesaid, you will also be liable to pay:
**(a)** Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate/execution proceedings.
**(b)** All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.
Given under my hand and the seal of the Tribunal, **on this date: 01/09/2025**
**Recovery Officer**
**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)**



यूनियन बैंक Union Bank of India **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**రీజనల్ కార్యాలయము, అనంతపురము**

**బంగారు నగల వేలం ప్రకటన**

| క్రసం | ఖాతానెంబరు | ఖాతాదారుని పేరు | బరువు గ్రా. |
|---|---|---|---|
| | | **కార్ స్ట్రీట్ శాఖ, రాయదుర్గం వేలం తేది:12.09.2025** | |
| 1. | 003626540002571 | ఎమ్. జగన్‌మోహన్ రెడ్డి, తండ్రి:ఎర్రిస్వామి రెడ్డి డోర్.నెం.1/25, ఓ.సి.కాలని, శ్రీరంగాపురము గ్రామము. | 52.00 |
| 2. | 003626630000261 | జె. శివయ్య, తండ్రి:జె. ఆంజనేయ డోర్.నెం.21/138, బి.సి.కాలని, గ్రామదట్ల గ్రామము | 14.00 |
| 3. | 003626530000377 | నల్లె బోడివల్లయ్య, తండ్రి: నల్లె ఓబయ్య, డోర్.నెం.2/179ఎ, బి.సి.కాలని, తాళ్లకెర. | 30.8 |
| | | **లక్ష్మీ బజారు,రాయదుర్గం శాఖ, వేలం తేది:12.09.2025** | |
| 4. | 048716540004347 | సక్కప్పగారి నిఖిత, # 1/209, చదుం, రాయదుర్గం. | 10.30 |
| 5. | 048716630001020 | గొల్ల చిట్టెప్ప, తండ్రి: గొల్ల బనప్ప # 4/43, పల్లేవల్లి, రాయదుర్గం, అనంతపురము జిల్లా | 37.10 |
| 6. | 048716540004411 | బోయ శకుంతలమ్మ, భర్త: గోవిందప్ప, నాగిరెడ్డిపల్లి బ్రహ్మసముద్రము, అనంతపురము జిల్లా. | 10.10 |
| 7. | 048716540003725 | హెయ్యూరు కద్దిపూడి ఆసిఫ్, తండ్రి: హెయ్యూర్ కద్దిపూడి అబిద్ హుసేన్,# 14/1/63, కల్లి మఠం వీధి | 13.8 |
| | | **యల్లనూరు శాఖ, వేలం తేది:12.09.2025** | |
| 8. | 065716540006979 | ఎమ్. మల్లేశ్వర నాయుడు, తండ్రి: పెద్ద ఈశ్వరయ్య ఆంగంపల్లి, యల్లనూరు, అనంతపురము. | 28.00 |
| | | **గవర్నమెంట్ కుకూన్ మార్కెట్‌శాఖ, వేలం తేది:12.09.2025** | |
| 9. | 122216630000283 | సాకే రమ, 26బి/261, ఇందిరమ్మ కాలని, ధర్మవరము | 48.40 |
| | | **ధర్మవరము శాఖ, వేలం తేది:12.09.2025** | |
| 10. | 010116540004583 | వెంకటేసు ఎస్. తండ్రి:నారాయణప్ప యంగన్న డోర్.నెం.2/84, బిల్లుకొమ్మయ్యపల్లి, ధర్మవరము | 18.70 |
| 11. | 010116540004584 | వెంకటేసు ఎస్. తండ్రి:నారాయణప్ప యంగన్న డోర్.నెం.2/84, బిల్లుకొమ్మయ్యపల్లి, ధర్మవరము | 9.00 |
| | | **బాలసముద్రం కొక్కంటి క్రాస్ శాఖ, వేలం తేది:12.09.2025** | |
| 12. | 210216540008365 | ఆనంద్, తండ్రి:పుల్లస్వామి,#29-397-A, ఇంద్ర నగర్, తనకల్లు | 52.08 |
| 13. | 210216540008469 | ఆనంద్, తండ్రి:పుల్లస్వామి,#29-397-A, ఇంద్ర నగర్, తనకల్లు | 66.30 |
| | | **అనంతపురం సుభాష్ రోడ్డు శాఖ, వేలం తేది:12.09.2025** | |
| 14. | 018626540011027 | జెన్నే ముత్యాలప్ప, తండ్రి:జెన్నే అంజినప్ప #2/331/1, రుద్రంపేట, వివేకానంద్ నగర్, ఆర్టిపేట, ఎ.టి.పి | 10.70 |

గమనిక: ఎటువంటి కారణం తెలుపకనే వేలం నిలుపుదల చేయుటకు గాని, పూర్తిగా లేదా పాక్షికంగా రద్దు చేయుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు.వేలం నియమనిబంధనల కొరకు బ్రాంచి మేనేజర్లను సంప్రదించవలెను.
**వేలం సమయం: సా॥4.00 గం॥లకు**
తేది: 02.09.2025 సం/- చీఫ్ మేనేజర్, రీజనల్ ఆఫీస్, అనంతపురము

# తెలుగు రాష్ట్రాల ప్రజలకు భరోసా అభివృద్ధికి సంక్షేమానికి చిరునామా వైఎస్ఆర్

## - వైసీపీ నేతలు పెమ్మక చెన్నకేశవరెడ్డి, చుక్కలూరు దిలీఫ్‌రెడ్డి, నారాయణరెడ్డి వెల్లడి
## - పామిడి, పాళ్యంలో వైఎస్ఆర్ విగ్రహాలకు క్షీరాభిషేకం పూలమాలలతో నివాళులు



వైఎస్ఆర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న పెమ్మక చెన్నకేశవరెడ్డి.



.పాళ్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పిస్తున్న పాళ్యం నారాయణరెడ్డి.

పామిడి, సెప్టెంబర్ 02 ప్రభాతవార్త

తెలుగు రాష్ట్రాల ప్రజలకు భరోసా అభివృద్ధి సంక్షేమానికి చిరునామా మారిన వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి మహానుభావుడని వైసీపీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెమ్మక చెన్నకేశవరెడ్డి, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ చుక్కలూరు దిలీ ఫ్‌రెడ్డి, పంచాయతీరాజ్ విభాగం జిల్లా ఉపాధ్యక్షులు పాళ్యం నారాయ ణరెడ్డి కొనియా డారు. వైఎస్ఆర్ వర్ధంతిని పురస్కరించుకుని వైసీపీ పట్టణ రూరల్ కన్వీనర్లు నాగూర్ ఈశ్వర్‌రెడ్డి, రమావత్ రామకృష్ణానాయక్ ఆధ్వర్యంలో మంగళవారం అటు పట్టణం ఇటు పాళ్యం గ్రామంలోని వైఎస్ఆర్ విగ్రహాలకు క్షీరాభిషేకం చేసిన ఆపార్టీ శ్రేణులు పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈస ందర్భంగా వారు మాట్లాడుతూ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పు డు అర్హతే ప్రామాణికంగా సంతృప్త స్థాయిలో పేదలం దరికీ సంక్షేమ పథకా లను అందించారని వ్యవసాయానికి ఉచిత విధ్యుత్ సరఫరా చేస్తూ రూ. 1100 కోట్ల విధ్యుత్ బకాయిలను రద్దు చేస్తూ ముఖ్యమంత్రిగా తొలి సంతకం చేసిన పాలకుడు అంటూ ఫీజు రీయంబర్స్‌మెంట్‌తో పేద విద్యా ర్థులను ఉన్నత విద్య చదివించిన విద్యాదాత ఆరోగ్యశ్రీ పథకంలో నిరుపే దలకు కార్పోరేట్ వైద్యాన్ని అందించిన ప్రాణదాత వ్యవయాన్ని పండుగల మార్చిన రైతు భాందవుడు రూ.లక్ష కోట్లతో వ్యయం తో జలయజ్ఞం కింద చేపట్టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసిన మహానేత సంక్షేమ అభివృద్ధికి పథకాలతో తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని జ్ఞాపకంగా మారిపోయి పరిపాలనలో మానవవత్వాన్ని జోడించి నవయు గానికి నాంది పలికిన వైఎస్ఆర్ కోట్లాది మంది హృదయాల్లో చెరగని ముద్ర వేసిన మహనీయులు అని తెలియజేశారు. వైఎస్ఆర్ స్ఫూర్తితో ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తూనే వై.ఎస్.జగన్మో హన్‌రెడ్డి ముఖ్య మంత్రిగా రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమానికి పాటుపడుతూ తండ్రికి తగ్గ తనయుడిగా గుర్తింపును పొందారని ఆయన పాలనలో జరిగిన అభివృద్ధి అమలైన పథకాలు ప్రజల జీవితాల్లో వెలుగును నింపిందన్నారు. ప్రస్తుత ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యంగా మారిందని ఇక వారి జిమ్మిక్కులు ఎంతో కాలం సాగవని ప్రజలు జగన్మోహన్‌రెడ్డి పక్షాన ఉన్నారని భవిష్యత్తు వైసీపీదే అని జోష్యం చెప్పారు.

ఈకార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు చుక్క లూరు రామృష్ణారెడ్డి, బైపిరెడ్డి, బెల్లాల రమణారెడ్డి, బి.బి.ఎస్.ఆసిఫ్, సల్లా వుద్దీన్, సాకే ఓబుళేసు, బొల్లు వెంకట్రా మిరెడ్డి, మిడుతూరు రామచంద్ర, నక్కా ఓబుళేసు, రజాక్, అబూసాలేహా, ఖాసీం, నాగేష్, రాజు, సుధాకర్, పార్వతేశ్వ ర్‌రెడ్డి, బొజ్జన్న తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ విధానం అమలు చేయాలి

## - రాష్ట్ర సమాచార శాఖ అధికారులను కలిసిన జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర నేతలు

అనంతపురం, సెప్టెంబర్ 2 ప్రభాత వార్త బ్యూరో

ఆగస్టు 19 నుండి 21 వరకు సీనియర్ జర్నలిస్ట్ ఫోరం కేరళ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ మహాసభల్లో సీనియర్ జర్నలిస్టులకు కేంద్ర ప్రభుత్వం జాతీయ పెన్షన్ విధానం అమలు చేయాలని కోరుతూ తీర్మానించినట్లు ఏపీ వెటరన్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ టి.జనా ర్ధన్ జి. చంద్రశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం విజయవాడ ప్రెస్ క్లబ్‌లో జాతీయ మహాసభ తీర్మానాలను, రాష్ట్ర కార్యవర్గ నిర్ణయాలను వారు మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 21 రాష్ట్రాల నుండి 250 మంది, సీనియర్ జర్నలిస్టులు ప్రథమ జాతీయ మహాసభకు విచ్చేసారని, ప్రారంభ సభకు కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్, ముగింపు సమావేశానికి ప్రతిపక్ష నేత సతీషన్, గోవా మాజీ గవర్నర్ పిళ్ళై హాజరై మహాసభ విజయాన్ని కాంక్షించారని పేర్కొన్నారు. ఈ సభలో ప్రధానంగా దేశవ్యాప్తంగా 20 రాష్ట్రాలలో వెటరన్స్‌కు పెన్షన్ అంది స్తున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా నెలకు ..20,000 తో జాతీయ పెన్షన్ విధానం ఉండాలని మహాసభ తీర్మానించినట్టు తెలిపారు. కరోనా సమయం లో ఉపసంహరిం చిన రైల్వే పాసులను పునరుద్ధరించాలని మహాసభ డిమాండ్ చేసింది. దక్షిణ భారతదేశంలో ఆంధ్ర, తెలంగాణలో మాత్రమే వెటరన్స్‌కు ఎలాంటి పెన్షన్ సౌకర్యం లేదని, మన రాష్ట్ర ప్రభుత్వం కూడా పెన్షన్ సౌకర్యం కల్పించాలని జిల్లా కార్యవర్గం అభిప్రాయపడింది. జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్ ను,గతంలో లాగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసి ప్రతి జర్నలిస్టు కుటుంబానికి వైద్యం, ఇతర సంక్షేమ కార్యక్రమాలు అమలుకు దోహదపడాలని నిర్ణయించింది. హెల్త్ ఇన్సూరెన్స్‌ను 5 లక్షలకు పెంచి ప్రీమియంను ప్రభుత్వమే చెల్లించేలా తగు చర్యలు తీసుకోవాలి. నిమ్స్ తరహాలో మన రాష్ట్రంలోని సిమ్స్, రిమ్స్, ఎయిమ్స్ లాంటి సూపర్ స్పెషా లిటీ ఆసుపత్రులలో కూడా జర్నలిస్టులకు, కుటుంబ సభ్యులకు ఉచిత వైద్యం కల్పించాలి. మధ్యప్రదేశ్ తరహాలో వెటరన్స్‌కు పర్మినెంట్ అక్రిడిటేషన్ సౌకర్యం కల్పించాలని, కర్ణాటక తరహాలో అన్ని బస్సుల్లో (ఎసితోసహా) ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని, రాష్ట్ర హెడ్ క్వార్టర్‌లో లాగా జిల్లా స్థాయి జర్నలిస్టులకు కూడా స్టేట్ అక్రిడిటేషన్ మంజూరు చేయాలని కోరింది. కేరళ మహా సభలో రాష్ట్రం నుండి యం.వి.రామారావు, హెచ్.ఆజాద్, యం.నరేంద్ర రెడ్డి, ఎస్.నాగా ర్జున రావు, జాతీయ సమితి సభ్యులుగా, డా. టి. జనార్ధన్, జాతీయ ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గం వారిని అభినందించింది.

# నగరాన్ని హరిత అనంతగా మార్చడమే లక్ష్యం

## మున్సిపల్ అధికారులు, టిడిపి నాయకులతో కలిసి మొక్కలు నాటిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



శ్రీనగర్ కాలనీలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి, కమిషనర్ బాలస్వామి తదితరులు

అనంతపురం సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

నగరాన్ని హరిత అనంతగా మార్చడమే లక్ష్యమని అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. నగరంలోని శ్రీనగర్ కాలనీ నందు మున్సి పల్ కమిషనర్ బాలస్వామి, టిడిపి నాయకులతో కలిసి మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో అనంతపురం నగరాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్నా మన్నారు. గత 15 సంవత్సరాలుగా శ్రీనగర్ కాలనీలోని 80ఫీట్ రోడ్డు నిర్మాణం లేక ప్రజలు ఇబ్బందులు పడేవారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ రోడ్డు సమస్యను పరిష్కరించామన్నారు. రానున్న రోజుల్లో అనంతపురం నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వ హక కార్యదర్శి గద్దం సుబ్రహ్మణ్యం, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగా రామ్, మాజీ కార్పొరేటర్లు రాజా రావు, బల్లా పల్లవి, సరళ, టిడిపి నాయ కులు గోళ్ళ సుధాకర్ నాయుడు, నెట్టెం బాలకృష్ణ, ఈడీగ నాగభూ షణం, ముస్తాక్, జయరాం నాయక్ మున్సి పల్ అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# కూడేరులో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

## - ఎంపీపీ నారాయణరెడ్డి, మండల కన్వీనర్ బైరెడ్డి రామచంద్రారెడ్డి



వైఎస్ఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న వైఎస్ఆర్‌సిపి నాయకులు

కూడేరు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

స్థానిక మండల కేంద్రంలోని వైస్సార్ విగ్రహం దగ్గర ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా కూడేరు వైఎస్ఆర్ అభిమానులు, వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వైఎస్ఆర్ పార్టీ మండలం ఎంపీపీ నారాయణరెడ్డి కన్వీనర్ బైరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజలకు, రాష్ట్ర అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. ఏ రంగంలోనైనా కొంతమంది మహానుభావుల చరిత్రను లిఖించటానికి కొన్ని పేజీలు ఉంటాయి అని అన్నారు. పేద ప్రజల కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ నారాయణ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు బైరెడ్డి రామచంద్రారెడ్డి, యూత్ కన్వీనర్ బోయ కేశన్న మాజీ కన్వీనర్ కురుబ రామచంద్ర కోఆప్షన్ మెంబెర్ సర్దార్ వలి కొత్త కాపు సిద్ధారెడ్డి, ఎస్టీ సెల్ సెల్ శంకర్ నాయక్, ప్రచార అధ్యక్షులు శ్రీనివాసులు నాయుడు, రామదుర్గం క్రిష్టప్ప, బీసీ సెల్ అధ్య క్షులు దామెరళ్ల సుబ్బయ్య, క్రిస్టియన్ విభాగం చితంబరి, బోయ చితంబరి రచనగౌడు, సర్పంచ్ ధనుంజయ అక్కు లప్ప, హరినాథ్ రెడ్డి, నాగార్జు న, అవిలిగొండ చంద్రశేఖర్, నాగేశ్వర్ రెడ్డి, నాగేంద్ర, మరుట్ల నాగరాజు, గురు నాథ రెడ్డి, జయప్ప, ధనుంజయ, నాగిరెడ్డి, ఓబుళరెడ్డి, వెంకటరా మిరెడ్డి, వేణు, అంజి, దేవరాజ్, గండి సంగప్ప, అల్లాబకష్ పెద్ద న్న, సంజీవ, రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ



రక్తదానం చేస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జన్మదినం సందర్భంగా జనసేన పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ కదిరి శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని పోలీస్‌స్టేషన్ పక్కన రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఇందులో భాగంగా దాదాపు 150 మంది కార్యకర్తలు, అభిమానులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కుందుర్తి నరసింహచారి, యాడికి మండల ఇన్‌చార్జ్ కోడి సునీల్‌కుమార్, పెద్దపప్పూరు మండల ఇన్‌చార్జ్ బయపురెడ్డి, తాడిపత్రి మండల ఇన్‌చార్జ్ కిరణ్ కుమార్, పెద్దవడుగూరు మండల ఇన్‌చార్జ్ దూద్‌వలి, నియోజకవర్గంలోని అభి మానులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. రక్తదానం చేసిన వారికి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కదిరి శ్రీకాంత్‌రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనపై ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



ముఖ్యమంత్రి పర్యటనపై ఏర్పాట్లపై సమీక్షిస్తున్న ఎమ్మెల్యే దగ్గుబాటి

అనంతపురం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లపై అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహిం చారు. అనంతపురం జిల్లా కేం ద్రంలో ఈ నెల 10న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు సూపర్ సిక్స్ సూపర్ హిట్ భారీ బహిర ంగ సభలో పాల్గొననున్నారు. సభా ప్రాంగణం, పార్కింగ్ ఏర్పాట్లను ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, ఉమ్మడి అనంతపురం జిల్లా అబ్జర్వర్ కోవెలమూడి నాని, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ బీవీ వెంకటరాముడులు ఆయా శాఖల అధికారులతో కలిసి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు సమీక్ష నిర్వహించారు.

## 13 మంది మెగా డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్లు పరిశీలన

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

నగర శివారు ఆలమూరు రోడ్డులో ఉన్న శ్రీ బాలాజీ పీజీ కళాశాలలో మెగా డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియ జరుగుతుంది. అందులో భాగంగా రెండో విడత 13 మంది అభ్యర్థులకు కాల్ లెటర్స్ రావడంతో మంగళవారం కమిటీ సభ్యులు సర్టిఫికెట్లు పరిశీలన చేశారు. మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు ఈ ప్రక్రియ కొనసాగింది. ప్రక్రియ ను జిల్లా విద్యాశాఖ అధికారి ఎం ప్రసాద్ బాబు, డిప్యూటీ డీఈఓ లు శ్రీనివాసరావు, మల్లారెడ్డి పర్యవేక్షించారు. ఎలాంటి ఆటంకాలు, సమస్యలు లేకుండా ప్రక్రియ కొనసాగింది.

# సంక్షేమ వారధి వైఎస్సార్..

## - తండ్రి బాటలో వారసుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి - ఘనంగా వైయస్సార్ 16వ వర్ధంతి !



వైఎస్ఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న వైఎస్ఆర్‌సిపి నాయకులు



అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న వైఎస్ఆర్‌సిపి నాయకులు

రాప్తాడు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల హృదయాల్లో ఆయన కీర్తి ప్రతిష్టలు ఎప్పటికీ చిరస్మరణీయంగా ఉన్నాయని వైయస్సార్ సీనియర్ నాయకుడు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి కొనియాడారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని వైయ స్సార్ సర్కిల్‌లో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనం గా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి సంక్షేమ వారిధిగా మారి పేదలకు బాసటగా నిలిచారని కొనియాడారు. రాష్ట్రంలో మళ్లీ రాజన్న రాజ్యం తీసుకువచ్చేందుకు ప్రతి కార్యకర్త నాయకులు అందరూ కష్టపడి పనిచేయాలని కోరారు. వైయస్ రాజశేఖర్‌రెడ్డి మాజీ ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలను కొనసాగించి ఆయన తనయుడిగా వైయస్ జగన్ ఆదర్శంగా నిలిచారని ఆయన కొనియాడ్డారు. వైయస్ కొడుకుగా వైయస్ జగన్‌ను ప్రజలు చూడటమే కాదు తండ్రి ఆశయాలను అమలు చేసిన తనయుడిగా తమ పార్టీ అధినేతను చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. వైసీపీ హయాంలో అమలు చేసిన పథకాలను మరోసారి రాష్ట్ర ప్రజలు గుర్తు చేసుకొంటున్నారని, మళ్లీ జనంలోకి వెళ్లి మీరు బాసటగా ఉంటానని హామీ ఇస్తే ప్రజలకు అభయం దొరికినట్లు అవుతుందని తెలిపారు. కూటమి పాలనతో విసిగిన ప్రజలు మీ రాకకోసం ఎందురు చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ ఏపిలో ఓ ప్రభంజనం - స్వచ్ఛ ఏపి డైరెక్టర్ భవానీ కుమార్





ప్రభుత్వ ఆసుపత్రిలో దుస్తులు పంపిణీ చేస్తున్న జనసేన నాయకులు

అనంతపురం సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

జనసేనా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ప్రభంజనంగా వెలుగుతున్నారని స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ భవానీ రవికుమార్ కొనియాడారు. పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పారిశుధ్య కార్మికులకు దుస్తులను జనసేనా నాయకులు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు ఉమ్మడి అనంతపురం జిల్లా జనసేనా రాష్ట్ర ప్రచార కార్యదర్శి అంగడి చలపతి తదితరులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ మరిన్ని జన్మదిన వేడుకలు నిర్వ హించుకోవాలని ఆకాంక్షించారు. పవన్ కళ్యాణ్ పుట్టిన రోజున పురస్కరిం చుకుని ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ ఆత్మారామ్, ఆర్ఎంఓ హేమలతల చేతుల మీదుగా పారిశుధ్య కార్మికులు చీరలు, పురుషులకు దుస్తులను పంపిణీ చేశారు. అదేవి ధంగా ఆసుపత్రి ఆవరణం లో నిద్రించే అభాగ్యులకు దుప్పట్లు అందజేశారు. అంతకముందు పవన్ కళ్యాణ్ పుట్టిన రోజును పురస్కరించుకుని కేక్ కట్ చేసి అభిమానులు ఆనందోత్సాహాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేనా నాయకులు గల్లా హర్ష, వెంకట నారాయణ, హుస్సేన్, జగదీష్, చోటు, దరాజ్ బాష, జె.కె.రమేష్, సురేష్, షామీర్, నాగేంద్ర, బాబావలి, వరుణ్, శివారెడ్డి, చిన్న, విజయ్, మాధవ, పాటు పలువురు కార్యకర్తలు, వీర మహ ళలు శైలజ, శరణ్య, మంజుల, విజయలక్ష్మి, అనసూయ తదతరులు పాల్గొన్నారు.

# బొప్పాయి పంట రైతులకు ప్రణాళిక బద్దంగా గిట్టుబాటు ధర కల్పించే విధంగా కృషి చేస్తాం

## - కమ్మూరులో బొప్పాయి తోటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్





బొప్పాయి పంటను పరిశీలిస్తున్న కలెక్టర్ తదితర అధికారులు

కూడేరు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

మండలంలోని కమ్మూరు గ్రామశివారులో ఉన్న బొప్పాయి పంట తోటను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, వి.ఐఏఎస్ ఉద్యాన శాఖ అధికారులతో కలిసి మంగళవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా వర్షంలోనే ఎనిమిది ఎకరాలలో సాగు చేసిన బొప్పాయి పంట తోటను సందర్శించి బొప్పాయి మార్కెటింగ్ విషయాలతో పాటు పంట సాగు చేసిన రైతుల ప్రస్తుత ఆర్థిక వాస్తవ స్థితిగతుల గురించి రైతులతో జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఓబయ్య అనే రైతు సాగు చేసిన బొప్పాయి పంట ధర రేటు తక్కువగా ఉండడానికి కారణాలను తెలపాలన్నారు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ.. అన్నిచోట్ల వర్షాల ప్రభావం అధికంగా ఉండడం వల్ల వ్యాపారులు బొప్పాయి కొనుగోలు చేయడం లేదని అలాగే ఉత్పత్తి కూడా ఎక్కువగా ఉన్న కారణంగా ఆశించిన మేరకు గిట్టుబాటు ధర లభించడం లేదని రైతు ఓబయ్య కలెక్టర్‌కు తెలిపారు. అనంతరం ఉద్యాన శాఖ అధికారులతో త్వరలో ఈ విషయమై సమావేశం నిర్వహించి తగు చర్యలు తీసుకునే విధంగా నిర్ణయిస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి, ఏపీఎంఐపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ రఘునాథ్ రెడ్డి, ఏపీ డి ధనుంజయ, మండల తాసిలాద్ర్ మహబూబ్ బాషా, ఎంపీడీవో కుల్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

# బాలికలతో సఖి గ్రూపుల ఏర్పాటు



కార్యక్రమంలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం



బాలికలతో సఖి గ్రూపు ఏర్పాటు చేయిస్తున్న దృశ్యం



బాలికలతో ప్రమాణం చేయిస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

బాల్య వివాహాన్ని నిర్మూలిద్దాం, సఖి గ్రూపుల బలోపేతం చేద్దాం అని జిల్లా బాధలు పరిరక్షణ విభాగం సిబ్బంది ప్రొటెక్షన్ ఆఫీసర్ నాగలక్ష్మి, ప్రసన్న లక్ష్మిలు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాలను అనుస రించి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ నది ప్రమీల సూచ నల మేరకు, మిషన్ వాత్సల్య జిల్లా కోఆర్డినేటర్ కోఆర్డినేటర్ గీతాబాయి అధ్యక్షతన మంగళవారం హిందూపురం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల నెంబర్ విద్యార్థినిలకు బాల్య వివాహ నిర్మూలనా చట్టం, లైంగిక వేధింపుల చట్టం, బాలల హక్కులు, క్షణ యంత్రాంగాలపై అవగాహన కల్పించారు. మిషన్ కోఆర్డినేటర్ కళాశాల ప్రిన్సి పల్ నాగమణి, పాఠశాల సిబ్బందితో కలిసి సఖి గ్రూపులను 500 మంది విద్యార్థినులతో ఒక గ్రూపుకు 20 మం ది ప్రకారం 11 నుండి 14 సంవత్స రాల వయసు వారిని సపరేట్ గ్రూపు లుగా, 15 నుండి 18 సంవత్సరాల వయసు వారిని సపరేటు గ్రూపులుగా ఏర్పాటు చేయడం, గ్రూపుల యొక్క ఉద్దేశము గ్రూపు సమావేశంలో చర్చించుకో వలసిన ఉద్దేశాలను పిల్లలకు సవివరంగా వివరించారు. చివరగా బాల్య వివాహ నిర్మూలనపై ఒక ప్రతిజ్ఞను పిల్లలందరి చేత చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, బాల ల సంరక్షణ విభాగం సిబ్బంది నాగలక్ష్మి, ప్రసన్నలక్ష్మి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కాణిపాకం వినాయకస్వామి బ్రహ్మోత్సవాల వేధికపై మెరిసిన చిన్నారులు

## - కూచిపూడి నృత్య ప్రదర్శనతో పామిడి ఖ్యాతిని చాటిచెప్పిన చిన్నారులపై ప్రశంశల జల్లులు




నిర్వాహకుల నుండి ప్రశంశా పత్రాలను అందుకున్న చిన్నారులు

పామిడి, సెప్టెంబర్ 02 ప్రభాతవార్త

చిత్తూరు జిల్లా కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమ వేదికపై పామిడికి చెందిన వర్షిత, నీహాస్వి, శ్రీస్నిగ్ధరాయల్, హరి శరణ్య, సహస్ర, నాగసాన్విక, సాయి వర్షిని, దివ్యశ్రీ దేవరపల్లికి చెందిన షణ్ముఖప్రి య తమ కూచిపూడి ప్రదర్శనంతో అందరినీ మెప్పించి ప్రశంశల జల్లుల మధ్య షీల్డు ప్రశంశా పత్రాలను అందుకుని పామిడి ఖ్యాతిని చాటిచెప్పటం గర్వించదగ్గ విషయం. చిన్నారులందరూ విద్యభ్యాసాన్ని కొనసాగిస్తూనే చిన్నతనం నుండి నృత్య ప్రదర్శన ఇతరత్ర కల్చరల్ కార్యక్రమాలపై ఆసక్తిని కనబరుస్తూ అనంతపురం అరవింద్ ఆకాడమీ (కూచిపూడి) సురేష్ మాస్టర్ వద్ద కూచిపూడి నృత్యంలో తర్ఫీదు పొందారు. ఈనేపథ్యంలో గత నెల 27వ తేది నుండి ఈనెల 16వ తేది వరకూ కాణిపాకం శ్రీ వరసిద్ధి వినా యకస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆలయ కార్యనిర్వాహ ణాధికారి, ప్రత్యేక ఉప కలెక్టర్ పెంచల కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక సంబర మహోత్సవ వేదికపై పామిడి, దేవరపల్లికి చెందిన చిన్నారులు చేసిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆలరించగా అటు నిర్వాహ కులు ఇటు వేలాధిమంది సభికుల హర్షాద్వనులతో వారిపై ప్రశంశల జల్లు ల ను కురింపిచారు. తల్లిదం డ్రు ల ప్రోత్సాహం, మాస్టర్ కృషి చిన్నారులు వర్షిత, నీహాస్వి, శ్రీస్నిగ్ధరాయల్, హరి శరణ్య, సహస్ర, నాగసాన్విక, సాయి వర్షి ని, దివ్యశ్రీ, షణ్ముఖప్రియ పట్టు దల ఫలితంగా కాణిపాకం సాంస్కృతిక సంబర మహోత్సవ వేధికపై వారికి విజయం వరించినట్లైంది. కూచిపూడి అనేది ఎనిమిది ప్రధాన భారతీయ శాస్త్రీయ నృత్యాలలో ఒకటి అయితే నాట్య శాస్త్రం యొక్క పురా తన హిందూ సాంస్కృతిక గ్రంథంలో మూలాలను కలిగి ఉన్నటువంటి నృత్య నాటక ప్రదర్శన కాగా చిన్నారులు మరింత నైపుణ్యత సాదిస్తూ ఉన్నత స్థాయికి చేరుకుని జన్మనిచ్చిన తల్లిదండ్రులు, పుట్టిపెరిగిన ప్రాంతం, విద్యనభ్యశిస్తున్న పాఠశాలలకు మంచి గుర్తింపును తీసుకురావాల్సిన అవసరం ఎంతైనావుందని పలువురు వాఖ్యానిస్తుండటం గమనార్హం.

# ప్రతి రైతు వేసిన పంటను నమోదు చేయించుకోవాలి! వ్యవసాయ అధికారి !



ఈ పంట నమోదు కార్యక్రమం గురించి తెలియజేస్తున్న అధికారులు

రాప్తాడు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

మండల పరిధిలోని మంగళవారం ప్రసన్నాయపల్లి, రాప్తాడు 1, 2 ఆర్ఎస్‌కేల పరిధిలోని గ్రామాలలో అనంతపురం సహాయ వ్యవసాయ సంచాలకులు, అల్తాఫ్ ఆలీఖాన్ ఈ-పంట నమోదును పరిశీలించారు. అయ్యవారిపల్లిలో భాస్కర్, గంగులకుంటలో మల్లికార్జున, రాప్తాడులో తిమ్మప్ప అను రైతుల పొలంలో వేసిన కంది పంట నమోదును పరిశీలించారు. పంట వేసిన ప్రతి రైతు పంటను ఆర్.ఎస్.కె ఇంచార్జ్ ద్వారా నమోదు చేయించుకోవాలి తెలిపారు. ఆర్ఎస్‌కే ఇంచార్జ్ త్వరితగతిన పంట నమోదు పూర్తిచేయాలి అని, పంట నమోదు ప్రక్రియకు చివరి తారీకు 30 సెప్టెంబర్ 2025 అని తెలియచేశారు. అదే విధంగా తహసీల్దారు ని కలిసి రెవెన్యూ పరంగా

జెయింట్ ఎల్‌పిఎం, సమస్యాత్మక భూములు విషయంలో పంట నమోదుకు వీఆర్వోల సహకారం ఉండాలి అని, అదే విధంగా మండల ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శ్రీనివాసులుని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రీ. ఎస్. కృష్ణ చైతన్య, ఆర్ఎస్ఆర్ఎస్‌కె ఇంచార్జ్ గిరిధర్, భారతి, సోనియా, రైతులు పాల్గొన్నారు.